వేదాంగాలు

వ్యాకరణం

అక్షర సమామ్నాయము



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120029751

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీః

అక్షర సమామ్నాయము

రచయిత:

వేదాంతపారీణ, వ్యాకరణవిద్యాప్రవీణ,

ఉభయభాషాప్రవీణ,

ఓరుగంటి నీలకంఠశాస్త్రి.

శ్రీసదనము,

గుంటూరు.

బెజవాడ

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1936

[మూల్యము నాలుగణాలు

శ్రీః.

అభిజ్ఞలకొకమనవి

సర్వశక్తియుతుండగు భగవంతునిచే మానుష వ్యవహారంబునకొఱకు భాష సృజింపఁబడెను. మానుషవ్యవహార యోగ్యంబగు నీభాష స్పష్టధ్వన్యాత్మకము. వివిధదేశంబులయందు వివిధంబులగుభాషలు వ్యవహరింపఁబడుచున్నను సాక్షాత్తుగాఁగాని పరంపరగాఁగాని దేవభాషయగు సంస్కృతభాషను నన్నిభాషలును సంబంధించియేయున్నవి. న్యాయదృష్టితోఁ బరిశీలించిన నీసంస్కృతభాషయందలి వాఙ్మయవిస్తృతి భాషాసౌందర్యము మొదలగు ననేక సుగుణములను మఱియేభాషయందును గానము. కావుననే యియ్యదిభాషలన్నింటిలో మిన్నయై దేవభాష నానొప్పె. ఇయ్యది పరమేశ్వరముఖమునుండి వెలువడిన వేదరాశిరూపమును దాల్చుటచే "వైదికభాష" యనియు నవరసపూరితములగు కావ్యాదులయందు నిబద్ధంబగుటంజేసి 'లౌకికభాష' యనియు వ్యవహారమును గనుచున్నది.

భాషామతల్లికయగు నీసంస్కృతభాషను నెన్నియో వ్యాకరణములు బయల్వెడలినవి. అందులకుఁ గారణము సంస్కృతభాషావిస్తారము. అందు ముఖ్యములైనవి తొమ్మిదివ్యాకరణములని నేటికిని మనవారిచేఁ బరిగణింపఁబడుచున్నవి. "ఇంద్రశ్చన్ద్రః కాశకృత్స్నాపిశలీ శాకటాయనః, పాణిన్యమరజైనేన్ద్రా జయన్త్యష్టాదిశాబ్దికాః." వీనియందు నిఖిలవాఙ్మయంబును గూలంకషముగా సాధించుటంజేసి పాణినీయము మిగుల ప్రసిద్ధిం గాంచినది. ఇయ్యది యొకవైపు లౌకికభాషను సంపూర్ణముగ శాసించుచు వేఱొకవైపున వైదికభాషను జేరదీసినది. ఇద్దానికిఁ బ్రధానులు పాణినికాత్యాయనపతంజలులు మువ్వురని 'త్రిమునివ్యాకరణమ్'ను నానుడిచే సువ్యక్తంబగుచున్నది.

సాధారణముగా భాష వాక్యరూపగాను వాక్యములు పదరూపములుగాను పదములు వర్ణరూపములుగాను నుండుటచే వ్యాకరణము వర్ణముల నాధారముఁజేసికొని ప్రవర్తించును. గ్రంథరూపమునొందిన భాషను దెలిసికొనుటకు వర్ణజ్ఞాన మత్యావసరము. కావుననే బాలురకుఁ దొలుతనే యక్షరాభ్యాసము ప్రారంభమైనది. ప్రకృతమునఁ బాణినీయమున నాశ్రయింపఁబడిన యక్షరసమామ్నాయము బహు విచిత్రమైనది. ఇయ్యది పాణినిమహర్షికిఁ దనతపోమహిమవలన నటరాజమూర్తినుండియు పలబ్ధమాయెను. కావున నిది మాహేశ్వరాక్షరసమామ్నాయమని వ్యవహరింపఁబడుచు చతుర్దశసూత్రాత్మకమై యొప్పుచున్నది. ఇందు వర్ణస్వరూపములు నిత్యసంజ్ఞావర్ణములు దక్క వేఱొండు మరియుఁ గన్పట్టదు. సంపూర్ణ సంస్కృతభాషాసాధకమగు పాణినీయమే తదుపాదానకము.

పాణిని మహర్షికిఁ బూర్వమునఁగూడ నొక యక్షర సమామ్నాయమున్నట్లు మనకుఁ దెలియుచున్నది. అయ్యది సాధారణముగా మనము వ్యవహరించుకొనునదియేయని "అణాదిత్సవర్ణస్య చాప్రత్యయః" అను సూత్రమునందలి యుదిత్కరణమువలనఁ దెలియుచున్నది. దీనినే నారాయణ సమామ్నాయమని శిష్టులు వ్యవహరింతురు.

కాని యిట్టి ప్రసిద్ధతరంబగు నీ నారాయణ సమామ్నాయము పాణినిమహర్షిచే నాయొక్క సూత్రమునందే సూచింపఁబడెనా లేక పాణినీయంబునకు మూలభూతంబగు పదునాల్గుసూత్రములయందుఁ జెప్పఁబడినను సూచింపఁబడెనా యనునది ప్రధానతమంబగు విషయము. పాణినీయ వ్యాఖ్యాతలందఱు నీవిషయమించుకేనియు స్పృశింపలేదు. వారు తచ్ఛాస్త్రప్రయోగికంబులగు నిత్యసంజ్ఞా ప్రత్యాహారములకుమాత్ర మయ్యది యుపయుక్తమగునని చెప్పిరి. పరిశీలింపఁగా నీమహోత్కృష్టంబగు మాహేశ్వర చతుర్దశ సూత్రియందు నంతకుమున్నే ప్రసిద్ధిగాంచిన నారాయణసమామ్నా

యము తప్పక సూచితమగు ననుదృష్టితో నాలోచింప నొకప్రస్థానము గోచరమైనది. అంతియగాక. మాహేశ్వర సమామ్నాయమునందలి క్రమనిబంధనము నాలోచింప వర్గములకు స్వరములందు కంఠతాల్వాది స్థానసంబంధము కూడ నారాయణసమామ్నాయముతో సూచింపబడుననుట సువ్యక్తము. ఇయ్యదియే యీ గ్రంథమునందు నిరూపింపబడిన విషయము.

గంభీరార్థ సంయుతమగు నీచతుర్దశసూత్రియందు స్వస్వప్రతిభా విభావములచే వివిధ విచిత్రార్థములు గోచరములగుచుండును. అందు మాకొకరీతి పొడగట్టినది. గుణదోషవిమర్శము పండితులకర్తవ్యము. శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీవిద్యాశంకరపదమా[illegible]వేశప్రకాశిత జగద్గురు శ్రీ కల్యాణానందభారతీమహంతాచార్య మహాస్వామి పాదులవారి యఖండజ్ఞానభాస్కరుని కిరణలేశము నాయందుం బ్రసరించుటచే నిద్దానిని బ్రకాశింపజేసితిని. కావున బుధులు,

"గుణదోషౌ బుధో గృహ్ణ న్నిందుక్ష్వేళా వివేశ్వరః,
శిరసా శ్లాఘతే పూర్వం పరం కంఠే నియచ్ఛతి."

అను నార్యోక్తి ననుసరింతురని విశ్వసించుచున్నాను.

ఇట్లు,
బుధజనవశంవదుడు,
నీ ల కం ఠు డు.

అక్షరసమామ్నాయము

శ్రీః

శుద్ధస్ఫటికసంకాశం సచ్చిదానందవిగ్రహమ్।
దాతారం సర్వకామానాం కామేశ్వర ముపాస్మహే॥
కామేశ్వరీం పరామీడే కాదిహాదిస్వరూపిణీమ్।
మాతృకావర్ణలిప్తాంగీం మహాశ్రీచక్రమధ్యగామ్॥

అక్షరసమామ్నాయమును గుర్తెఱిఁగి విమర్శించి తత్త్వమును దెలిసికొనినచో నక్షరరూపమగు బ్రహ్మభావము లభించును. అట్టిలాభముచేఁ బరమపురుషార్థమగు మోక్షము చేకూరును. కావున నక్షరసమామ్నాయము విమర్శింపఁబడుచున్నది.

అక్షరసమామ్నాయ మనఁగా, అకార మాదిగాఁగల్గి 'క్ష' కార మంతముగాఁగల్గిన యక్షరములసముదాయమని సుప్రసిద్ధమగు వ్యవహారము. ఈ వ్యవహారము లోకమునందు వేదమునందును దెలియవచ్చుచున్నది. కాని యట్టి, 'అ' కార 'క్ష' కారములమధ్యను దెలియవచ్చెడి వర్ణము లెయ్యవి? అయ్యవి యేక్రమమున నలరారుచున్నవి? అట్టిక్రమమునందుఁ గల విశేష మెట్టి? అను విషయములు పలువిధములగు సందియముల కాస్పదములగుటంజేసి యట్టి సందేహానివృత్తికి నిదానముగ విచారణ మావశ్యకమగుచున్నది. విచారణముచే సందేహానివృత్తి కాఁగా నిశ్చితజ్ఞానము గల్గునుగదా?

శ్రుతియందు ననఁగా నక్షమాలికోపనిషత్తునందుఁ దెలియవచ్చెడి యక్షరసమామ్నాయ మిట్లు పరఁగుచున్నది.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః॥

క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ, ట ఠ డ ఢ ణ, త థ ద ధ న, ప ఫ బ భ మ,

య ర ల వ శ ష స హ ళ క్ష॥ అని.

ఇందు అకార మాదిగాఁ గల్గి 'ళ'కార మంతముగాఁ గల్గిన యేఁబదివర్ణములును బ్రత్యేకముగా నేఁబదియంకెలచే లెక్కింపఁబడి 'క్ష'కారము మాత్రమే యంకెచేఁ గూడ లెక్కింపఁబడక వర్ణింపఁబడినది. దానంజేసి యక్షరసమామ్నాయమును వర్ణించువిబుధలోక మెల్లెడల క్షకారముతోఁ గూడిన వర్ణసముదాయమును వర్ణించునపు డందలివర్ణములను బంచాశచ్ఛబ్దముచేతనే గణన సేయుచున్నట్లు తెలియ వచ్చుచున్నది కాని వ్యావహారికదృష్టిచేఁ జూచినచో నక్ష మాలికయందుఁ జేర్కొనఁబడిన యక్షరసమామ్నాయ మేఁబదియొక్క వర్ణములతో నొప్పుచున్నట్లు సువ్యక్త మగు చున్నది. ఇట్టి యక్షరసమామ్నాయమును భాషాతత్త్వ విశారదులు కూటములుగ విభజించిరి. ఎట్లన,

(1) అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః

2. క ఖ గ ఘ ఙ
3. చ ఛ జ ఝ ఞ
4. ట ఠ డ ఢ ణ
5. త థ ద ధ న
6. ప ఫ బ భ మ
7. య ర ల వ
8. శ ష స హ
9. ళ క్ష అని.

ఇట్టి విభాగమునకు నిదానము "అకచటతపయశాన్ సృజతే" అను శ్రుతివాక్యము. ఈ శ్రుతివాక్యముచే నభిప్రేతములగునవి నలుపదితొమ్మిది వర్ణములు మాత్రమే యని 'ళ క్ష' వర్ణములను విడచి భాషాతత్త్వవిశారదులు గ్రహించుచున్నట్లు స్పష్టమగుచున్నది. దానంజేసి 'ళ క్ష' యనురెండు వర్ణములతోఁగూడిన తొమ్మిదవకూట మొకటి యుపేక్షింపఁబడుచున్నట్లు తెలియవచ్చుచున్నది.

ఇఁక నీకూటములయందలి విశేషమును దిలకించినచో నీకూటవిభాగ మానుషంగికము గాక సహజమగు విశేషములతో నొప్పుచున్నట్లు తెలియవచ్చెడిని. అదెట్లనిన, మొదటి కూటము-"అఆ ఇఈ ఉఊ ఋౠ ఌౡ ఏఐ ఓఔ అంఅః" అనునది.

ఇందలి పదాఱు వర్ణములలో స్వోచితమగు నుత్పత్తి స్థానమునుబట్టి,

(1) "ః అఆ, (2). ఇఈ, (3) ఉఊ, (4) ఋౠ, (5) ఌౡ (6) ఏఐ (7) ఓఔ (8) అం

అను నెనిమిదివిభాగములు చేయనొప్పును. స్వోచితోత్పత్తిస్థాన మనఁగా విసర్గమునకు 'అఆ'లకుఁ గంఠము, ఇఈలకుఁ దాలువు, ఉఊలకు నోష్ఠము, ఋౠలకు మూర్ధము, ఌౡలకు దంతములు, ఏఐలకుఁ గంఠతాలువులు, ఓఔలకుఁ గంఠోష్ఠములు, అనుస్వారమునకు నాసికయును స్థానమని భావము.

ఇఁక 'యశ' వర్గములకుఁ జెందిన 'యరలవ' 'శషసహ' లలో స్వోచితోత్పత్తిస్థానమును బట్టి (1) "హ, (2) యశ, (3) వ, (4) రష, (5) లస" యను నైదువిభాగములు చేయ వచ్చును. అనఁగా 'హ'కారమునకుఁ గంఠము, 'యశ'లకుఁ దాలువు, 'వ, కారమునకు (దంత) ఓష్ఠము, 'రష' లకు మూర్ధము, 'లస'లకు దంతములు స్థానములని తెలియునది.

ఇఁక స్పర్శము లను పేరఁ బరఁగు కాదిమాంతవర్ణము లన్నియు సామాన్యముగా నైదువర్గములుగా నిదివఱలోఁ బరఁగుచున్నది. వస్తుస్థితిని గమనించినచో మాత్రమివ్వాటిని నాఱువర్గములుగా విభజింపవచ్చును. ఎట్లనిన,

1. క ఖ గ ఘ
2. చ ఛ జ ఝ
3. ప ఫ బ భ
4. ట ఠ డ ఢ
5. త థ ద ధ
6. ఙ ఞ మ ణ న- అని.

ఈ వర్గములు కూడఁ, బైరీతిని స్వోత్పత్తిస్థానమునుబట్టి భేదమును గనుచున్నవి. ఎట్లనిన - 'క ఖ గ ఘ' లకుఁ గంఠము, 'చ ఛ జ ఝ' లకుఁ దాలువు, 'ప ఫ బ భ' లకు నోష్ఠము, 'ట ఠ డ ఢ' లకు మూర్ధము, 'త థ ద ధ' లకు దంతములు, 'ఙ ఞ మ ణ న' లకు నాసికయును స్థానములుగాఁ బరఁగుచున్నవి. ఇందలి 'ఙ ఞ మ ణ న' లన్నియు స్వోత్పత్తిస్థానమును బట్టి నాసిక ప్రధానముగాఁగలిగి యున్నట్లుఁ దెలుపఁబడుచున్నవి. ఇంతియకాదు. ఇవి నాసికస్థానముగాఁ దెలుపఁబడు బిందువుయొక్క స్థానమునఁ దద్వర్గ్యములుగ నేర్పడుచు బిందుస్థానముననే యుత్పన్నములగుచున్నవి. బిందు-నన్నచో వ్యవ

హారమునందు 'ఙ ఞ మ ణ న' రూపములఁ బొందుచుండుటఁ జేసి ప్రత్యేకముగా వ్యవహారమును బొందియున్నట్లగపడదు.

వ్యవహారమునందు బిందువు 'ఙ ఞ మ ణ న' ల స్థానమును బొంది లుప్తమగుచుండఁ దత్సజాతీయముగఁ దోఁచునట్టి (ః) విసర్గముకూడ నట్టి పరిణామమును బొందునను నాశంక గలుగ నట్టి విసర్గము 'హ' కారముగఁ బరిణమించి లుప్తమగుచున్నదని నిస్సందేహముగఁ జెప్పఁదగును. వ్యవహారమునందు బిందు విసర్గములు వికృతిభావమును జెంది లుప్తమగుచో లిపియందు నవ్యానిస్వరూపము ప్రత్యక్షమగుచున్నదే యనిన - సయ్యాది మకారనకారములుగల శబ్దములకే తెలియవచ్చుటంజేసియు లేఖనసౌకర్యమునకై యట్లు వ్యవహరింపఁబడుచుండుటంజేసియు సయ్యాది వ్యవహారమునందు బిందువిసర్గములయావశ్యకతను సాధింప నేరదు.

కావున బిందువిసర్గములు రెండును వ్యవహారాతీతములగుచుండుటచే భాషావ్యవహారమునుండి విలక్షణముగ నిలిచియుండుటకుఁ దగు యోగ్యతను గల్గియున్నట్లూహింపవచ్చును. దానంజేసి బిందువిసర్గములు రెండును 'ఙఞ' అను వర్ణములతోఁ దుల్యముగు స్థితిని బడసియున్నట్లు నిశ్చయింపవచ్చును.

ఇఁక భాషతోఁ సంబంధించిన వర్ణములను లెక్కించినచో నయ్యవి,

అఆ ఇఈ ఉఊ ఋౠ ఌౡ ఏఐ ఓఔ కఖ గఘ చఛ జఝ
పఫ బభ టఠ డఢ తథ దధ ఙఞ మణన హ యశ వ రష లస.

అను నలుబదియేడు వర్ణములుగా నున్నట్లు స్ఫూర్తిగలుగు చుండును. ఈవర్ణములను స్వోచ్చారణోత్పత్తిస్థానముల ననుసరించి విభాగమును గావించినచో,

(1) అఆ, కఖగఘ, హ॥ (2) ఇఈ, చఛజఝ, యశ॥ (3) ఉఊ, పఫబభ, వ॥ (4) ఋౠ, టఠడఢ, రష॥ (5) ఌౡ, తథదధ, లస॥ (6) ఏఐ॥ (7) ఓఔ॥ (8) ఙఞమణన॥ అను నెనిమిది వర్గములుగా విభాగయోగ్యము లగుచున్నవి.

ఇందొకవిశేషము గలదు. దంత్యములుగాఁ దలంపఁబడు "ఌౡ తథదధ లస"యను నెనిమిదింటిలో 'ఌౡ' యను రెండువర్ణములు గూడ భాషయందుఁ బ్రచారములను గల్గి యుండలేదని భాషాకోవిదుల కెంతయు సుప్రసిద్ధమగు విషయము. దానంజేసి భాషయందు వ్యవహరింపఁబడు వర్ణములు:

అఆ కఖ గఘ హ, ఇఈ చఛ జఝ యశ, ఉఊ పఫ బభ వ, ఋౠ టఠ డఢ రష, తథ దధ లస, ఏఐ, ఓఔ, ఙఞ మణన, అను నలువదియైదుగాఁ దెలియవచ్చుచున్నవి.

వేఱొకవిశేషము - పై నలువదియైదు వర్ణములయందును, ఆఈఊౠఅను దీర్ఘములు గూడఁ గ్రమముగ 'అఇ ఉఋ' అను వర్ణములయొక్క విశేషములే యగుటంజేసి 'అఇ ఉఋ' అనువర్ణములు గ్రహింపఁబడినచో గతార్థములే యగుచున్నవి. కావున నక్షరసమామ్నాయమునుండి దీర్ఘాక్షరములను గ్రహింపకపోయినను గ్రహింపకపోవచ్చును. అట్లు దీర్ఘాక్షరములను సంకోచించినచో నక్షరసమామ్నాయము:

(1) అ క ఖ గ ఘ హ॥ (2) ఇ చ ఛ జ ఝ య శ॥ (3) ఉ ప ఫ బ భ వ॥ (4) ఋ ట ఠ డ ఢ ర ష॥ (5) త థ ద ధ లస॥ (6) ఏఐ॥ (7) ఓఔ॥ (8) ఙ ఞ మణన॥ అను నెనిమిది వర్గములుగా నలరారుచు నలుబదియొక వర్ణములతో నొప్పును. ఇయ్యది వర్ణములయొక్క స్వోచితోత్పత్తి స్థానక్రమము ననుసరించి ప్రదర్శింపఁబడిన వర్గక్రమవిభాగము. ఇందలివర్ణములను సుప్రసిద్ధమగు పాఠముతో ననుగుణముగఁ బ్రదర్శించినచో నీయక్షరసమామ్నాయ మిట్లుగునఁ బరఁగు చున్నది.

"అ ఇ ఉ ఋ ఏ ఐ ఓ ఔ క ఖ గ ఘ, చ ఛ జ ఝ, ట ఠ డ ఢ. త థ ద ధ, ప ఫ బ భ, ఙ ఞ ణ న మ, య ర ల వ శ ష స హ"

ఇట్టీయక్షరసమామ్నాయ మకార మాదిగాఁ గల్గి 'హ'కార మంతముగాఁ గల్గి మామూలుగా నలరారుచున్నది. ఇట్లీనలునదియొక యక్షరములతోఁ గూడిన యక్షరసమామ్నాయముచే భాష చరితార్థ మగుచుండ భాషాతత్త్వ విశారదుఁ డగు వరరుచి—

"ద్విధాఽక ఏచోఽనుస్వారో విసర్గష్షోడశస్వరాః
స్పర్శా అంతస్థోష్మాణశ్చతుస్త్రింశద్ధలః స్మృతాః"

అని యక్షరసమామ్నాయమునందు,

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః

కఖ గఘ ఙ, చఛ జఝ ఞ, టఠ డఢ ణ, తథ దధ న, పఫ బభ మ,

య ర ల వ శ ష స హ ళ.

అనువర్ణములు సంస్కృత భాషానిష్పాదకములని నిర్వచించి యున్నాఁడు. ఇట్లు నిర్వచించుటయే కాదు. ఇట్టి క్రమముకూడ సిద్ధమగు క్రమమే యనియు నట్టిక్రమముచే భాషయందలి శబ్దములకుఁ దత్త్వార్థనిధనమునందుఁ గల యన్యోన్యసంబంధమును బోధించుసంఖ్యాసంకేతము కూడ నలరారుచున్నదనియు, "కాదినవ, టాదినవ, పాదిపంచ, యాద్యష్ట" యనువాక్యములచే నుపదేశించియున్నాఁడు. అనఁగాఁ 'గటపయ' వర్ణము లేకత్వసంఖ్యను బోధించు నంకెను, 'ఖఠఫర' యనునాల్గువర్ణములు ద్విత్వసంఖ్యాబోధకమగు నంకెను, 'గడబల' యను నాల్గువర్ణములు త్రిత్వార్థబోధకమగు నంకెను నట్లే 'ఘఢభవ' యను వర్ణములు నాలుగవయంకెను, 'జణమశ' యనువర్ణము లయిదవయంకెను 'చతష' యను వర్ణము లాఱవయంకెను 'ఛథస' యనువర్ణము లేడవయంకెను, 'జదహ' యనువర్ణము లెనిమిదవయంకెను, 'ఝధళ' వర్ణములు తొమ్మిదవయంకెను, 'ఞన' వర్ణములు సున్న (౦)ను బోధించుచున్నవని తాత్పర్యము. సిద్ధమగు నక్షరసమామ్నాయము నకును నంకెలకును నిందుఁ బ్రదర్శింపఁబడిన సంబంధము శాస్త్ర సిద్ధమగు నవినాభావరూపసంబంధమే గాని కల్పనామాత్ర మెంతమాత్రము గాదని తత్త్వజ్ఞులయాశయము. ఇట్టి యాశయమునే 'వాగనుశాసనుఁడ' ని ప్రసిద్ధిగాంచిన నన్నయ భట్టారకుఁడు కూడ "ఆద్యాయాః పంచాశద్వర్ణాః" యను సూత్రముచే వ్యక్తీకరించినాఁడు.

దీనినిబట్టి పదునాలుగు స్వరములతోడను, నిరువదియైదు స్పర్శములు, నాలుగంతస్థవర్ణములు, నాలుగు ఊష్మవర్ణములు, నొక ళవర్ణమును గల ముప్పదినాలుగుహల్లులసముదాయము తోడను వర్ణసమామ్నాయము గూడియున్నట్లు సువ్యక్త మగుచున్నది. ఇందు 'క్ష' కారమునకుఁ బ్రసక్తి యెంతమాత్రము గానరాదు. ఇందులకుఁగారణ మక్షమాలికోపనిషత్తు నందు 'క్ష' కారము 'అకారాది' 'ళ' కారాంతవర్ణములతో సమానముగ లెక్కింపఁబడక ప్రత్యేకముగ నుపదేశింపఁబడుటయే యని యూహింపనొప్పును.

ఇట్టి యక్షరసమామ్నాయ మనాదికాలమునుండి ప్రచారమును గనుచుండ వైయాకరణ సార్వభౌముఁడగు పాణిన్యాచార్యునికి మహేశ్వరానుగ్రహమువలన నొకయక్షర సమామ్నాయము లభించుటయు నయ్యది పాణిన్యాచార్యునిచే రచింపఁబడిన యష్టాధ్యాయీరూపమగు మహావ్యాకరణము నకు శిఖామణిగ నలరారుచుండుటయు నెల్లరకును దెలిసిన విషయమే. పాణినికి మహేశ్వరునివలన లబ్ధమైన యక్షర సమామ్నాయమున్నది పదునాల్గుసూత్రములుగా నొప్పు చున్నది.

(1) అఇఉణ్ (2) ఋౡక్ (3) ఏఓఙ్ (4) ఐఔచ్ (5) హయవరట్ (6) లణ్ (7) ఞమఙణనమ్ (8) ఝభఞ్ (9) ఘఢధష్ (10) జబగడదశ్ (11) ఖఫఛఠథచటతవ్ (12) కపయ్ (13) శషసర్ (14) హల్॥

ఇందుఁ దొలినాల్గుసూత్రములచే "అఇఉఋఌఏఐ ఓఔ" అను తొమ్మిదిస్వరము లుపదేశింపఁబడుచున్నవి. మిగిలిన పదిసూత్రములచేతను ముప్పదిమూఁడుహల్లులు మాత్రమే యుపదేశింపఁబడుచున్నవి. దీనిని బట్టి ప్రాచీనసమామ్నాయముకంటె నచ్చులలో "ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ‹అనుస్వారము, విసర్గము" నను నేడు స్వరములును, హల్లులలో 'ళ' యను వర్ణమును నుపదేశింపఁబడియుండలేదు. కాని హాకారము రెండుసారు లుపదేశింపఁబడుటచే నుపదేశింపఁబడిన హల్లులసంఖ్య ముప్పదినాల్గుగా నలరారుచుఁ బ్రాచీన సమామ్నాయపు హల్లులసంఖ్యతోఁ సామ్యమును జెందియున్నది. ఒకవేళ, 'ఆఈ ఊౠ(ౡ)' అను దీర్ఘస్వరములు, "అఇఉఋ(ఌ)" అను హ్రస్వములచే గతార్థము లగుచున్నవని తలంచినను ననుస్వారవిసర్గము లుపదేశింపఁబడ లేదని చెప్పనొప్పును గదా! దానంజేసి స్వరములసంఖ్యయందు రెండుసమామ్నాయములకును వైషమ్యము తప్పక తెలియనచ్చును.

ఇంతియకాదు. అచ్చులలో ‹ఏ ఐ ఓ ఔ' యను నాల్గింటి యొక్క క్రమము ‹ఏ ఓ ఐ ఔ' యని మాఱుటయే గాక హల్లులయందలి క్రమమంతయుఁ బుష్కలముగ మార్పుఁజెందినది. కావున నీమార్పునందలి విశేషము లొకింత ప్రదర్శింపఁబడుచున్నవి.

1. అ ఇ ఉ ణ్.

ఇందలి ‹అ ఇ ఉ' అను మూఁడువర్ణములకును వివృతమే ప్రయత్నమైనను స్థానభేదముండుటవలన సావర్ణ్యము

లేకపోవుటచేఁ బ్రత్యేకముగా గ్రహింపఁబడుచున్నవి. ఇందు అకారమునకుఁ గంఠము, ఇకారమునకుఁ దాలువు, ఉకారమునకు నోష్ఠమును స్థానములుగాఁ దెలియవచ్చుచున్నవి. స్థానమనఁగా వాక్ప్రసారమునకు నిదానమగు నాలుక యేస్థానముతో సంబంధించినపుడు వర్ణములు వినఁబడునో యయ్యది యావర్ణమునకు స్థానమని యభిప్రాయము. అకారమునకుఁ గంఠము స్థానమన నాలుక కంఠమువైపు సంకోచమును జెంద వివృతప్రయత్నముచే అకారము వినవచ్చునని భావము. ఇఁకఁ దాలువు స్థానమన్ననో నాలుకకొన తాలువుయొక్క మధ్యభాగమునకుఁ బ్రసరింపగాఁ బ్రయత్నవిశేషముచే వినవచ్చెడి వర్ణములకుఁ దాలువు స్థానమని యభిప్రాయము. ఇకార మను స్వరము పైతీరున వివృతప్రయత్నముచే వినవచ్చుచున్నది. ఇఁక నోష్ఠము స్థానమన్ననో నాలుకకొన పెదవులతో సంబంధించుచున్నదని యభిప్రాయము. ఉకారము నాలుకకొన పెదవులతో సంబంధింప వివృతప్రయత్నముచే వినవచ్చెడి స్వరము కావున నుకారమునకు నోష్ఠము స్థానమని చెప్పఁబడుచున్నది. ఈ మూఁడు స్వరములును గ్రమముగాఁ గంఠతాలోష్ఠములందు వివృతప్రయత్నముచే స్ఫుటముగ వినవచ్చెడి వర్ణములు.

కంఠము, తాలువు, ఓష్ఠ మను మూఁడుస్థానములయందు వినవచ్చెడి వర్ణములకు స్థానగతభేదము స్ఫుటముగఁ దెలియవచ్చుచుండును. ఇది యట్లుండ నిఁక నొకవిశేషము గలదు. ఈ మూఁడువర్ణములను గ్రమముగా నుచ్చరించు

నపుడు హృదయమునుండి బయలువెడలు నొకేనాద మా యా స్థానములవఱకు వ్యాపించుచు వివృతప్రయత్న విశేషముచే వినవచ్చుచున్నట్లు శ్రోతృబుద్ధికిఁ బొడగట్టుచుండును. నాదమనఁగా సామాన్యావస్థారూపమగు వాక్కని యభిప్రాయము. స్ఫుటములగు మూఁడుస్థానములయందును వినవచ్చెడి మూఁడుస్వరములును మొదటిసూత్రముగ మహేశ్వరునిచే నుపదేశింపఁబడెననెడివిశేష మీ సూత్రముచేఁ దెలియవచ్చుచున్నది.

ఇఁక నీ సూత్రమం దుపదేశింపఁబడిన మూఁడు స్వరములను ప్రత్యేకప్రత్యేకముగా "ఊకాలోఽజ్ఝ్రస్వదీర్ఘప్లుతః" (పాణి. 1-2-27) "ఉచ్చైరుదాత్తః" "నీచైరనుదాత్తః" "సమాహారః స్వరితః" (పా 1-2-29,30,31) 'ముఖనాసికావచనోఽనునాసికః' (1-1-8) అను సూత్రములచేఁ బదునెనిమిది యకారములకును బదునెనిమిది ఉకారములకును బదునెనిమిది ఋకారములకును సంజ్ఞలుగా నుపదేశింపఁబడినట్లు శిష్టులచే నిర్వచింపఁబడినది.

స్థానప్రయత్నభేదముచే నాదము వర్ణరూపమును బొందుచున్నదని చెప్పఁబడియె. అందు వివృతప్రయత్నముచే నీయకారేకారోకారములు వినవచ్చుచున్నవనియుఁ జెప్పఁబడియె. ఈ సందర్భమునఁ బ్రయత్నాంతరభేదకథన మనవసరముకావున నయ్యది కొంచెము నిరూపింపఁబడుచున్నది.

ప్రయత్నము (ఆభ్యంతరము) వివృతమనియు సంవృతమనియు స్పృష్టమనియునీషత్ స్పృష్టమనియు నాల్గువిధములుగఁ

తెలియవచ్చుచున్నది. ఈనాల్గింటిలోఁ బ్రకృతమున ముచ్చటింపఁబడిన మూర్ధన్యవర్ణములకును వివృతప్రయత్నమని చెప్పఁబడియెను. ఇంకొక విశేషముగలదు. ఇకారోకారములకు వివృతప్రయత్నమును గూర్చి వివాద మెంతమాత్రము లేదు. అకారముయొక్క వివృతప్రయత్నమును గూర్చి యొకింత విశేషము తెలియవచ్చుచున్నది. 'అఇఉణ్' అనుసూత్రమందు వినవచ్చెడి యకారమునకు వివృతప్రయత్నమే యని విచారణాపురస్సరముగ భాషాతత్త్వవిశారదులు నిర్ణయించియే యున్నారు. ఇట్టి వివృతప్రయత్నముతోఁ గూడిన యకారము పదునెనిమిది యకారములకు నుపలక్షణముగ నుపదేశింపఁబడినట్లు గూడ వ్యవహారముగలదు. ఇదియటులుండ సంవృతప్రయత్నముతోఁ గూడిన యకారమొకటి యున్నట్లు "అ అ" (పా. 8-4-68) యను పాణినిగ్రంథాన్త్యసూత్రముచేఁ దెలియవచ్చుచున్నది. దీనినే "హ్రస్వస్యావర్ణస్య ప్రయోగే సంవృతమ్"ని శిష్టులు పేర్కొనుచున్నారు. అసలుగా నష్టాదశభేదములకు గ్రాహకము కాకుండ సంవృతప్రయత్నవిశిష్టమగు నొక యకారము వివృతప్రయత్నముతో నొప్పు నకారముకంటె విలక్షణముగ వివృతాకారము సావర్ణ్యము లేనిదై సిద్ధమై యున్నటులఁ దెలియవచ్చుచున్నది. ఈ సంవృతాకారము భాషయందు నిర్వికారముగ నిలిచియున్నట్లు "పూర్వత్రాసిద్ధమ్" (పాణి. 8-2-1) అను సూత్రముచే స్పష్టీకరింపఁబడుచున్నది. ఇంతియకాదు. "అక్షరాణామకారోఽస్మి" యను నీశ్వరవచనముచేతను,

"అకారః సర్వవర్ణాగ్ర్యః ప్రకాశః పరమేశ్వరః।
ఆద్యమన్త్యేన సంయోగాదహమిత్యేవ జాయతే॥"

యను శిష్టస్మృతిచేతను సంవృతాకారము పరమేశ్వర రూపముగా స్మరింపఁబడుచున్నట్లు సుస్పష్టము.

'అ ఇ ఉ ణ్' అనుసూత్రమునందు 'ణ' కార మంత్య వర్ణముగా నుపదేశింపఁబడి వైయాకరణులచేఁ బ్రత్యాహార సిద్ధికై యుద్దేశింపఁబడిన యిత్సంజ్ఞతో నొప్పుచున్నదని యుఁ దలంపఁబడుచున్నది. కాని యందొకవిశేషముకలదు. ప్రత్యాహారసిద్ధికై మాత్రమే యిత్సంజ్ఞావర్ణము లుచ్చరింపఁబడినచో నుచ్చరింపఁబడిన వర్ణములకు సార్థక్య మించుకేనియులేక యెట్టియో యొకతీరున ననియతముగఁ బ్రత్యాహారవర్ణము లుండ నొప్పును. కాని మహేశ్వరముఖమునుండి వెలువడుటంజేసి యవ్వానియం దొకింత విశేషముండితీరవలయును. కావున నీ 'ణ' కారమువలనఁ దెలియవచ్చెడి విశేషము నొకింత విచారింతము.

కూటమునం దుచ్చరింపఁబడిన యచ్చులచే వర్ణోత్పత్తి స్థానములుగఁ గంఠతాలోష్ఠములు స్ఫూర్తికి వచ్చుచున్నవి. ప్రథమమున మూఁడుస్థానములు వినవచ్చుటఁజేసి వర్ణోత్పత్తి స్థానములు మూఁడా లేక యధికమా యను నాశంక కలుగ వచ్చును. అట్టియాశంకను వారించుటకై స్థానాంతరమును స్ఫుటముగ భాసింపఁజేయునట్టిదియు నపూర్వములగు ధర్మములతో నొప్పుచున్నట్టిదియు నగు 'ణ' కార మిచట నుపదేశింపఁబడిన దని చెప్పవచ్చును. ఏలయన 'ణ' కారము నుచ్చరించునప్పుడు నాలుకచివర పై మూఁడుస్థానములనుండి స్పష్టముగ మఱలి

యూర్ధ్వముగఁ దిరిగి యంగుటిని స్పృశించును. ఇట్లునాలుక యంగుటిని స్పృశించునపుడు తెలియవచ్చెడి స్థానము మూర్ధమనియు నందుఁ బ్రయత్నవిశేషముచే వెలువడువర్ణములు మూర్ధన్యము లనియుఁ జెప్పఁబడును. ప్రకృతము మూర్ధస్థానమున స్పృష్టప్రయత్నముచే 'ణ' కారము వెలువడుటంజేసి ణకారోచ్చారణముచేఁ బ్రయత్నాంతరమగు స్పృష్టప్రయత్నమును స్థానాంతరమగు మూర్ధస్థానమును దెలియవచ్చుచున్నవి. కావున 'ణ' కారోత్పత్తివిశేషమును బట్టి తత్సజాతీయముగ వెలువడువర్ణము లన్నియు మూర్ధన్యములని స్పష్టమగును. అన్నఁగా నంగుటిభాగమునఁ బ్రయత్నవిశేషముచే నుత్పన్నములగువర్ణము లన్నియు మూర్ధన్యములని నిర్ణయింపవచ్చును.

ప్రకృతమున 'అఇఉ ణ్' సూత్రమును విచారింపఁగా వర్ణోత్పత్తికిఁదగు స్థానములగు కంఠతాలోష్ఠ మూర్ధస్థానములును వివృతము స్పృష్టమను రెండు ప్రధాన ప్రయత్నములును స్ఫుటములగుచున్నవి.

2. ఋ ఌ క్.

ఇది రెండవ మాహేశ్వరసూత్రము. ఇందు 'ఋ ఌ' అను రెండుస్వరము లుపదేశింపఁబడుచున్నవి. ఈరెండువర్ణములకును ప్రయత్నము 'అ ఇ ఉ' లకు వలెనే వివృతమని స్ఫుటముగాఁదెలియుచున్నది. కావునఁ బ్రయత్నమునుగూర్చి సందియము లేదు. ఇఁక విసంవాద మెందుఁగలదనిన స్థానమును గూర్చియు వీనియావశ్యకతను గూర్చియును. ఇందుఁబఠింపబడిన ఋకారమునకు 'అ ఇ ఉ' లకు వలెనే పదునెనిమిది విధము

లగు ప్రకారములు తెలియవచ్చుటం జేసి యద్దాని యావశ్యకతను గూర్చియు సందేహము లేదు. కాని 'ఌ' కారమునకు భాషయందుఁ బ్రచారము దెలియమి 'ఌ' కారోపదేశమును గూర్చి వివాదమెక్కుడుగలుగుచున్నది. ఎట్లన- ఈసూత్రము నందలి 'ఌ' కారము హ్రస్వప్లుత ఌ కారములను సూచించుచున్నదని కొందఱును హ్రస్వదీర్ఘప్లుత ఌ కారములను సూచించుచున్నదని కొందఱును దలంచుచున్నారు. ఏలయన భాషయందుఁ బ్రచారము లేని ఌ కారమిచటఁ గనఁబడుటయే వివాదమునకుఁ గారణము. ఌ కారము విమర్శకులు దలంచునట్లు దీర్ఘప్లుతములతోఁగాని దీర్ఘముతోఁగాని సంబంధము లేనిచో హ్రస్వముతో సంబంధింపని 'ఏ ఓ ఐ ఔ' లకుఁ బ్రత్యేకసూత్రముచ్చరింపఁ బడినట్లు ప్రత్యేకసూత్రముగా నుచ్చరింపఁబడియుండును. ఒకకూటమునఁ జేర్పఁబడిన పదార్థములకు సజాతీయధర్మ ముండి తీరవలయును గాని యత్యంత వైజాత్యముండుట యుక్తముగాదు. కావున ఋ కారముతోఁ జేర్పఁబడిన ఌ కారమునకు, ఌ కారముతోఁ జేర్పఁబడిన ఋ కారమునకు నేద్దియో సామాన్యమొకటి యుండి తీరవలయును. మొదటి కూటమువలనఁ దెలియ వచ్చెడి విశేషములను గమనించి యీ కూటమును గమనించినచో ఌ కారమునకు దీర్ఘము భాసించుటయే గాక యిందు వినఁబడు ఌ కారము పదునెనిమిది ఌ కారములకు గ్రాహకముగా నుచ్చరింపఁ బడినట్లు నిశ్చయింపనగును. భాషయందు నించుకేనియుఁ బ్రచారము లేదని తెలిసికొని ఌ కారమునకు

హ్రస్వప్లుతములను సాధించువారలు దీర్ఘ మేల సాధింపఁ బడలేదను ప్రశ్నమునకు బాధ్యులు. ఌ కారము సంధ్యక్షరముగాక యకారాదులవలెఁ గేవలము స్వరమాత్రమే యై యుచ్చరింపఁబడుచుండ నకారాదులతో పాటు ఌ కారమునకుఁ గూడ దీర్ఘ మభిప్రేతము గాదనుట యుక్తిసహము గానేరదు గదా! కావున నకారాదులతో పాటు ఌ కారమునకుఁ గూడ దీర్ఘ మభిప్రేతమై యుండవలయును.

శ్రుతిచేఁ బఠింపఁబడినట్టిదియు, శిష్టులచే నక్షరసమామ్నాయమునను వ్యవహారమును గనుచున్నట్టిదియు రహస్యవిదులచే సతతము పవిత్రముగ నెన్నఁబడుచున్నదియు నగు దీర్ఘ "ౡ" కారము నీసూత్ర మభిప్రేతము గాదనుట శ్రుతిస్మృతిసదాచారవిరుద్ధము. కావున నిచటి 'ఌ' కార మకారాదులవలెఁ బదునెనిమిది ఌ కారములను గ్రహించునని తెలియునది. కావున నీసూత్రముచేఁ బదునెనిమిది ఋ కారములును బదునెనిమిది ఌ కారములును గూడ సూచింపఁబడుచున్నవని చెప్పుటయే యుక్తము.

ఇంతవఱకు ఋ ఌ వర్ణములయొక్క ప్రయత్నమును గూర్చియు విశేషములను గూర్చియు నిర్వచింపఁబడియె. ఇఁక స్థానవిశేషము విచారణీయము.

మొదటిసూత్రమువలన నాల్గుస్థానము లభిప్రేతములై యట్టి స్థానములయందుఁ దెలియవచ్చెడివర్ణములకు దృష్టాన్తము ప్రదర్శింపఁబడినది. ప్రకృతమున వినవచ్చెడి ఋ ఌ వర్ణములు యేస్థానములలో నెచ్చటనైనఁ దెలియవచ్చు

చున్నవా లేక వేఱొక స్థానమునఁ దెలియవచ్చుచున్నవా యను విషయమును విచారించిచూచిన, ఋ ౘ వర్ణములు రెండును బైస్థానములతో సంబంధము లేక నాలుకకొన స్థానాంతరములను స్పృశించుచుండ వివృతప్రయత్నముచే విన వచ్చుచున్నవని స్పష్టము. దంతస్థానమన్ననో దంతమూలము నుండి యంతమువఱకుఁ గల స్థానమని గుర్తెఱుఁగునది. ఈస్థాన మొకింత మాంసముచేఁ గప్పఁబడియు నొకింత గప్పఁబడకయు నున్నది. నాలుకకొన మాంసముచేఁ గప్పఁబడిన స్థానమును స్పృశించుఁగాక, కప్పఁబడనిస్థానమును స్పృశించుగాక! ఏది యెట్లైనను దంతదేశము స్థానమే. అచటఁ దెలియఁబడువర్ణము లెవ్వియైనను దంత్యములే.

ఇఁకఁ బ్రకృతమున ౘ కారమును దంత్యమనుటయందు వివాద మెంతమాత్రము లేదుగదా! ఋ కార మేస్థానమున బయలువెడలుచున్నదనిన ణ కారము బయలువెడలు స్థానమున బయలువెడలుచున్నదని చెప్పుట కవకాశము చాలదు. ఏలయన, ఋ కారము నుచ్చరించుటయందు నాలుకయొక్క కొన ౘ కారోచ్చారణమునందువలె దంతస్థానమునే స్పృశించు చుండును గాని ణ కారోచ్చారణమునందువలె మూర్ధ భాగమునుండి మరలి యంగుటి నెంతమాత్రమును స్పృశింప లేదు. కావున ఋ కారము ణ కారతుల్యముగాదు. అక్కారణ ముచే ఋ కారము మూర్ధన్యమని చెప్పుట కవకాశ మెంత మాత్రము చాలదు.

కాని ౘ కారసాహచర్యముచే దంత్యమని గ్రహించు

టకుఁ బుష్కలముగునవకాశము గలదు. భాషయందు నించు
కేనియుఁ బ్రచారము లేనట్టియు స్ఫుట మగు స్థానమును గల్గి
యున్నట్టియు ఌ కారమును ఋకారముతో సమకూర్చుటంజేసి
ఋకారమునకు స్థానము నతిదేశించుటయు, దీర్ఘముతో నొప్పి
యుండ లేదని తలంపఁబడు ఌకారమును దీర్ఘముతోఁ గూడిన
ఋకారముతోఁ బొందికచేయుటచే ఋకారమట్లు ఌకారమునకు
దీర్ఘమును గ్రహించుటయుఁ బ్రయోజనముగాఁ గల్గి ఋ ఌ
వర్ణములచే సూత్రమునందు సమకూర్పఁబడియున్నట్లు నిశ్చ
యింపనగును. ఇట్టియభిప్రాయము నుద్దేశించియే మహాశయుఁడగు
వార్తికకారుఁడు 'ఋ ఌ వర్ణయోర్మిథః సావర్ణ్యం వాచ్యమ్'
అను వాక్యమును స్మరించియున్నాఁడు. సావర్ణ్యము "తుల్యాస్య
ప్రయత్నం సవర్ణమ్" (పాణి 1-1-9) అనుసూత్రముచే నిర్వచింపఁ
బడుచున్నది. అనఁగా సమానస్థానమును సమానప్రయత్నమును
గల్గిన వర్ణములకు సావర్ణ్యమనుధర్మము కల్గునని భావము.
ఋ ఌ వర్ణములకు వివృతము ప్రయత్నముగదా? స్థానము
గూడ దంతమే. దానంజేసియే యీ రెండువర్ణములకును సావ
ర్ణ్యము విధింపఁబడుచున్నది. కావున ఋ ఌ వర్ణములు రెండిటి
కిని దంతమే స్థానము.

ప్రకృతమున "ఋ ఌ క్" అనుసూత్రముచే మూర్ధ
న్యములుగాఁ దలంపఁబడు ఋకారస్థానముచే ణకారతుల్యము
గాకపోవుటచేతను ఌ కారతుల్యమగుటచేతను దంత్యము
గాని మూర్ధన్యముగాదని నిర్వచింపఁబడియెను.

ఇఁక పాణినిశిక్షను జూడ ఋకారము మూర్ధన్యముగ గానవచ్చుచున్నది. అపుడు ఋకారమునకు ౡకారముతో సావర్ణ్యము ఘటించుటకు నవకాశము చిక్కదు. ఈ రెండిటికిని సావర్ణ్య మున్నటుల శాస్త్రప్రక్రియవలనఁ దెలియవచ్చుచున్నది. సహజముగ సావర్ణ్యము లేనిచో నాప్రక్రియ నెటుల నిర్వహింపనోపును? కావున నిట్టిలోపమును గమనించియే ఋౡ కారోచ్చారణస్థానములు సన్నికృష్టములగుటచే ఋకారోచ్చారణభాగమునుగూడ దంతస్థాన భాగములో నొక భాగముగా నూహించి యీవర్ణములకు సావర్ణ్యము సయుక్తికముగ సిద్ధించునను తలంపుతో వరరుచి "ఋౡ వర్ణయోస్సావర్ణ్యంవాచ్యం" అనువార్త్తికమును స్మరించినట్లూహించుటకుఁ గూడ నవకాశముగలదు.

ఇది యటులుండ నీ ఋౡ వర్ణముల నొకకూటముగాఁ బఠించుటయందు వేఱొకవిశేషముగూడఁ గలదు. ఋౡ వర్ణములు స్వరములలోఁ బరిగణింపఁబడుచున్నను అ ఇ ఉ లవలె శుద్ధస్వరములుగాక హల్భాగమిశ్రితస్వరములై యున్నవి. దానంజేసికూడ నీరెండిటికి నొకకూటమునందు నొందికను స్వారస్యము గలుగుచున్నది.

ఇఁక నీసూత్రమునందు 'క్' అనునది ప్రత్యాహారవర్ణమగుచు నిత్సంజ్ఞగాఁ బరఁగు చున్నది. ప్రకృతమున రెండు సూత్రములచే నభిప్రేతములగు 'అ ఇ ఉ ఋ ౡ' అను వర్ణములచే మూలస్వరము లుచ్చరింపఁబడి స్వరవిశేషజ్ఞానమునకు సావకాశము గలుగఁజేయునను నాశయముతో స్వరములకంటె

విలక్షణమగు స్పర్శములయొక్క యుత్పత్తిని నందులకుఁదగు స్పృష్టప్రయత్నమును స్ఫురింపఁజేయుటకు స్పర్శములలోనగ్ర వర్ణమగు క కార మిచట నుపదేశింపఁబడుచున్నది. "అఇఉణ్" అను సూత్రముచే వర్ణోత్పత్తికిఁదగు కంఠము తాలువు ఓష్ఠము మూర్ధమునను నాల్గుస్థానములును "ఋ ఌ క్" అను సూత్రముచే దంతమనెడి స్థానమును గలిసి యైదుస్థానములు నిచట పరిదర్శింపఁబడుచున్నవి. "అ ఇ ఉ ఋ ఌ" అను స్వరములకు వివృతప్రయత్నము తెలియఁబడుచున్నది. స్పృష్టప్రయత్నము వెలువడు వర్ణములు కేవలము మూర్ధన్యములే యగునా లేక స్పృష్టప్రయత్నముచే స్థానాంతరములందుఁ గూడ వర్ణవిశేషములు గల్గునా యను శంకను వారించి స్పృష్టప్రయత్నముచే స్థానాంతరములందుఁగూడ వర్ణములు బయలు వెడలుననియు నవి వివృతప్రయత్నముచే వెలువడు వర్ణములకంటె నత్యంతము విలక్షణములనియు నయ్యవి స్పర్శము లను వ్యవహారమును గనుచున్నవనియు సూచింప నీ 'ఋ ఌ క్' సూత్రమున 'క్' అను వర్ణ మిత్సంజ్ఞగా నుపదేశింపఁబడియున్నది.

ఇఁక నీ రెండుసూత్రములను బ్రత్యాహారము చేసినచో 'అక్' అను సంజ్ఞ గలుగుచున్నది. 'అక్' అను సంజ్ఞవలనఁ దెలియవచ్చెడివిశేషవిషయ మేమనఁగాఁ గంఠస్థానమున వివృతప్రయత్నముచే స్వరమగునకారమును స్పృష్టప్రయత్నముచే స్పర్శమగుకకారమును జనించునట్లు స్థానాంతరములందుఁగూడ వివృతప్రయత్నముచే స్వరములును, స్పృష్టప్రయత్నముచే స్పర్శములునుజనించుచున్నవనికూడఁ బరిదర్శింపఁబడుచున్నది.

ఇంతియకాదు. ఈ రెండుసూత్రములకుఁ బ్రత్యాహారవర్ణములగు 'ణ్ క్' అనునవి యకారవిహీనములై వ్యంజనమాత్రముగాఁ బ్రదర్శింపఁబడుటచే 'హయవరట్' అను సూత్రము మొదలుగాఁగల పదిసూత్రములందు నుచ్చరింపఁబడిన హల్ప్రత్యాహారఘటకవర్ణము లన్నిటియందును వినవచ్చెడి యకారముచ్చారణార్థమేయనియు వర్ణములన్నియు నకారరహితములుగానే భావింపవలయుననియు సూచింపఁబడుచున్నది. ఇంతియ కాదు. హల్ప్రత్యాహారఘటకవర్ణములకు స్థానమును నిర్ణయించుటలో నావర్ణములను నకారరహితములుగా నుచ్చరించి విమర్శింపవలయునేగాని వేఱొండువిధమున విమర్శింపఁగూడదు.

ఇట్లు "ఋ ఌ క్" అను సూత్రమునందలి 'ఌ' వర్ణము యొక్క గ్రహణముచే మహత్తరమగు ప్రయోజనము గల్గుచుండ "ఌకారోపదేశో యదృచ్ఛాఽశక్తిజానుకరణప్లుతాద్యర్థః" యని ఌకారోపదేశము యదృచ్ఛాశబ్దప్రయోగార్థమనియు నశక్తివలనఁ గల్గినదాని యనుకరణార్థమనియుఁ బ్లుతాద్యర్థమనియుఁ జెప్పుట సామాన్యము.

3. ఏ ఓ ఙ్.

ఏకారము ఓకార మను రెండును అకారాదులవలె మూలస్వరములుగాక మూలస్వరములయొక్క సంధిచే నిష్పన్నములగుటంజేసి సంధివర్ణములని చెప్పఁబడుచున్నవి. అనఁగా నకారమునకు నికారము పరమగునపు డేకారమును, అకారమున కుకారము పరమగునపు డోకారమును నేకాదేశములుగా

వచ్చుచున్నవి. దానంజేసి అకారేకారములయొక్క సంధి వర్ణము 'ఏ' యనియు అకారోకారములయొక్క సంధివర్ణము 'ఓ' యనియు నిట్టిసంధిని గుణసంధియనియు గుణసంధియందు వినియోగమును జెందు వర్ణములు గుణసంజ్ఞకము లనియు వ్యవహారము జరుగుచున్నది. దానంజేసి గుణసంధితో నొప్పు 'ఏ ఓ' లు రెండును బ్రత్యేకసూత్రమునందు నలరారు చున్నవి.

ఏ ఓ లు రెండును సంధివర్ణములుగాఁ దెలియవచ్చు చున్నను 'ఆ ఈ ఊ' వర్ణములవలెఁ బ్రత్యేకవర్ణముగా నుచ్చరింపఁ బడుటచేతను సంధివర్ణములయొక్క స్ఫూర్తి యంతగా లేకపోవుటచేతను 'ఆ ఈ ఊ' ల వలె దీర్ఘాక్షరములుగానే వ్యవహరింపఁబడుచున్నవి. దీర్ఘాక్షరమన రెండుమాత్రలతో నొప్పుస్వరమని యర్థము. ఏ కారోకారము లన్ననో రెండు స్వరములయొక్క సంధివర్ణములగుచు రెండేసి మాత్రలచే నొప్పుచుండుటంజేసి హ్రస్వభావము లేక, దీర్ఘములే యగుచున్నవి. 'ఏ ఓ' వర్ణములు సంధివర్ణము లగుటంజేసి యెల్లప్పుడును సాధారణముగా మాత్రాద్వయవిశిష్టములే యగుచున్నవి. కావున నీ 'ఏఓ' లెల్లప్పుడును దీర్ఘవర్ణములే యగుచు హ్రస్వభావము నెంతమాత్రము పొందఁజాలవు. కావున ఏ ఓ లకు హ్రస్వభావము సమంజసము కానేరదు. ఏఓ లకు హ్రస్వము వచ్చునపుడు 'ఇ ఉ' వర్ణములే వచ్చునను నర్థముగల "ఏచ ఇగ్ఘ్రస్వాదేశే" (పాణి 1-1-48) అను పాణినిసూత్రముచే నీ ఏ ఓ లకు హ్రస్వముగా 'ఇ ఉ' వర్ణములే

చెప్పఁబడినవి. కావున దీనిచే నీ'ఏఓ'లకు హ్రస్వములుగాఁ దెనుఁగున వ్యవహరింపఁబడెడి 'ఎఒ' లెంతమాత్రము సంస్కృతమున లేవని స్పష్టముగాఁ దెలియవచ్చుచున్నవి. అకృతము నవే 'ఏఓ'లకు స్వభావసిద్ధములగు హ్రస్వములు కానప్పటికిని నాసూత్రముచే శాస్త్రప్రక్రియా మాత్రప్రయోగమునకే యీ 'ఇఉ' వర్ణములు హ్రస్వములుగా నుపదేశింపఁబడినవి. కావున నీ'ఏఓ'లకు హ్రస్వమప్రసిద్ధమని సుస్పష్టము.

ప్రాచీన వర్ణ సమామ్నాయమున 'ఏఐ, ఓఔ' యను క్రమము దెలియవచ్చుచుండ 'ఏఓ,ఐఔ' అను నీరీతిగా నేకారానంతర మోకారమును గ్రహించి యైకారమును గ్రహింపక పోవుటకుఁ గల కారణము "అదేఙ్ గుణః" అను సూత్రముచే విధింపఁబడు గుణసంజ్ఞాసిద్ధి యేయని స్పష్టమగుచున్నది. ఇంతియ గాక, సంధివర్ణత్వమునఁ గూడ నీరెండిటికిని జేగునయగుసంబంధము గలుగుటచేఁ గూడ వక్రతమమగు నైకారమును దీసికొనఁ బొందింపక యోకారమునే పఠించెను. ఈ 'ఏఓ'లకు హ్రస్వభావము లేకపోవుటచే హ్రస్వములతో సంబంధించిన యూలు భావము లర్ధలోపముచే నివృత్తిఁజెంద దీర్ఘప్లుతములతో సంబంధించినపండ్రెండు భావములే కలుగుచుండును. దానంజేసి యీ సూత్రమునందలి 'ఏ' యనునది పండ్రెండేకారములకును, ఓ యనునది పండ్రెండోకారములకును గ్రాహక మగుచున్నదని గ్రహింపవలయును.

ఇఁక నేకారము సంధివర్ణమై యకారేకారములతో నొప్పియుండుటఁజేసి యేకారమునకు సికారాదుల ట్లేకస్థాన

ముత్పత్తికిఁ గారణముగాక యుత్పత్తియందు స్థానద్వయ సంబంధముండుటంజేసి స్థానద్వయ ముత్పత్తిస్థానముగా నేకారమునకుఁ దలంపఁబడుచున్నది. దానంజేసి యేకారమునకు నకారేకారముల కుత్పత్తిస్థానములగు కంఠతాలువులయొక్క సమాహారము కారణమగుచున్నది. కావునఁ గంఠతాలువు లుత్పత్తిస్థానముగఁ దలంపఁబడుచున్నవి. ప్రయత్నమన్ననో వివృతప్రయత్నమే.

ఏకారమునకుఁ గంఠతాలుసమాహార ముత్పత్తిస్థాన మట్లే యట్లే కంఠోష్ఠములయొక్క సమాహార మోకారమున కుత్పత్తిస్థానమని తెలియునది.

ఇంక నీ సూత్రమున 'ఙ' కార మిత్సంజ్ఞావర్ణముగా నుపదేశింపఁబడుచున్నది. పూర్వ సూత్రమునఁ గంఠమునందు స్పృష్టప్రయత్నముచే వెలువడు 'క' కార మిత్సంజ్ఞకముగా గ్రహింపఁబడియె. అద్దానివలనఁ గంఠమునందు స్పృష్టప్రయత్నముచే వెలువడు 'క ఖ గ ఘ ఙ' లలో 'ఙ' కారము కేవలకంఠముతోడనే సంబంధింపక నాసికతోఁగూడ సంబంధించుటచే వైలక్షణ్యము నొందియున్నది. కావున నట్టి విలక్షణ వర్ణములు ప్రతిస్థానమునందుఁ గూడ నాసికాసంబంధముచే వెలువడుట కవకాశము గలదని సూచించుటకును గంఠమునందు స్పృష్టప్రయత్నముచే వెలువడువర్ణములన్ననో కకారము మొదలు ఙ కారమువఱకుఁ దెలియవచ్చెడి యైదుస్పర్శలే యని తెలుపుటకును గ్రహింపఁబడుచున్నది.

4. ఐ ఔ చ్.

'ఐ ఔ చ్' అనుసూత్రమునందు 'ఐ ఔ' అను రెండు స్వరములును వినవచ్చుచున్నవి. ఈరెండును 'ఏ ఓ'లట్లు సంధ్యక్షరములే. ఈ యక్షరములందు సంధిభావము ఏ ఓ లకంటె స్ఫుటతరము. 'అ + ఇ' లయొక్క శ్రవణ మైకారమునందు స్పష్టతరముగా నుండుటచేతను నట్లే 'అ+ఉ' ల యొక్క శ్రవణ మౌకారమునందు స్పష్టతరముగా నుండుటచేతను నీయవి ఏ ఓ లకంటె విలక్షణమగుసంధ్యక్షరములని సుస్పష్టమగుచున్నది. ఇంతియకాక వృద్ధియనువిశేషసంజ్ఞతో నొప్పుటచేఁ గూడ నీయవి ప్రత్యేకసూత్రముగా నుపదేశింపఁబడియున్నవి. ఈయవి సంధ్యక్షరములే యగుటంజేసి పైనిఏఓలకుఁ జెప్పంబడిన విశేషము లన్నియు నిచటఁ బ్రాయికముగా నతిదేశింపఁజేయ నగును. ఎట్లన అకారైకార (ఏ) ము లైకారమునకు నకారౌకార (ఓ) ము లౌకారమునకును సంధివర్ణములు ప్రాయికముగా నగుటఁజేసి యీ యైయౌకారములు సంధివర్ణములే యగుచున్నవి. ఐకారమునందు స్ఫుటతరముగా నకారేకారములు వినఁబడుటఁజేసి యియ్యది కంఠతాలువులు స్థానముగాఁగలదని స్పష్టమగుచున్నది. అట్లే ఔకారమునందుఁగూడ నకారోకారములు వినఁబడుటచే నియ్యది కంఠోష్ఠములు స్థానముగాఁ గలదనియు స్పష్టమగుచున్నది. పైవర్ణమువలెనే ఇదిగూడ వివృతప్రయత్నమే యగుచున్నది. ఇట్లే ఐకారౌకార (ఔ) ములు రెండును దీర్ఘములేయగుచు హ్రస్వత్వమును గల్గియుండకపోవుటచే నీయవి పండ్రెండుపండ్రెండు భేదముల నందుచున్నవి.

ఈ సూత్రమునందలి యిత్సంజ్ఞావర్ణము 'చ్' అనునది, పూర్వసూత్రములగు 'ఋ ఌ క్' 'ఏ ఓ ఙ్' అనువాని యందలి 'క్ ఙ్' లట్లే కంఠమునందు స్పృష్టప్రయత్నముచే వెలువడు 'క ఖ గ ఘ' యను స్పర్శవర్ణములను సూచించి క్రమప్రాప్తములగు తాలుస్థానమునందు స్పృష్టప్రయత్నముచే వెలువడు 'చ ఛ జ ఝ ఞ'లను స్పర్శములను సూచింప వర్గప్రథమాక్షరమగు చకార మిచట నిత్సంజ్ఞగా సూత్రింపఁబడియె. ఇంతియగాదు; లోకమున, "అ ఇ ఉ ఋ ఌ ఏ ఓ ఐ ఔ" వర్ణములకు నచ్చు లను ప్రసిద్ధిగూడఁ గలదు. అట్టి ప్రసిద్ధిని సంగ్రహించుటకుఁగూడ నిచటఁ జకారమిత్సంజ్ఞగా గ్రహింపఁబడినదని తెలియవలెయును. ఏమన 'అచ్' అను ప్రత్యాహారముచే నభిప్రేతములగునవియే యచ్చు లని స్వరములకు నామాంతరప్రసిద్ధిగూడ సువ్యక్తమగుచున్నది. ఇంతవఱకు స్వరములనఁగా నచ్చులే ప్రధానముగాఁ గల్గిన నాల్గు మాహేశ్వరసూత్రములయొక్క క్రమవిశేషమును గూర్చి యనులోమముగా విమర్శింపఁబడియె.

ఇఁక నీ నాల్గుసూత్రములయొక్క ప్రతిలోమక్రమముచే నొక యద్భుతమగు విశేషము ప్రదర్శింపఁబడియున్నట్లు పాణినిమహాశయునిచేఁ బఠింపఁబడిన సూత్రసందర్భమువలనఁ దెలియవచ్చుచున్నది. పాణినిమహాశయుని గ్రంథమునఁ దొలియధ్యాయమందలి తొలిపాదమున మూఁడు సూత్రము లీదిగువక్రమమున వెలయుచున్నవి.

“వృద్ధిరాదైచ్” “అదేఙ్ గుణః” “ఇకో గుణవృద్ధీ” అని. ఇందు మొదటిసూత్రమగు ‘వృద్ధిరాదైచ్’ అనునది ‘ఐఔచ్’ అను నాలుగవసూత్రమును నాధారముగఁ జేసికొని స్మరింపఁబడినట్లు సుస్పష్టము. రెండవసూత్రమగు ‘అదేఙ్ గుణః’ అనునది ‘ఏ ఓ ఙ్’ అనుమూఁడవసూత్రము నాధారముగాఁ జేసికొని స్మరింపఁబడినట్లు సుస్పష్టము. మూఁడవసూత్రమగు “ఇకో గుణవృద్ధీ” అనునది “(అ) ఇ ఉ ణ్ ఋ ఌ క్” అను రెండుసూత్రముల నాధారముగాఁ జేసికొని స్మరింపఁబడినట్లు సుస్పష్టము. కాని యిందలి తొలిసూత్రమందలి యకారమును విడిచి గ్రహించిరనునది యొక విశేషము. మహేశ్వరసూత్రములు నాల్గుసూత్రములుగాఁ బరఁగుచున్నను నానాల్గవసూత్రమందలి యకారమును వేఱుసేసి మొదటి రెండు సూత్రముల నొక కూటముగ భావనచేసి పాణిని తన మొదటి మూఁడుసూత్రములను స్మరించినట్లు సువిదితమగుచున్నది. ఇచట వేఱుచేయఁబడిన యకారమును బాణినిమహాశయుఁ డెచట స్మరించుచున్నాఁడనివిచారించినచోఁ దనగ్రంథాష్టమునననఁగా నెనిమిదవ యధ్యాయమందలి నాల్గవ పాదముయొక్క యఱువది యెనిమిదవ సూత్రమున “అ అ” అని స్మరించియున్నాఁడని సువిదితమగుచున్నది.

ఇట్లు ప్రతిలోమక్రమమున మహేశ్వరసూత్రములను గ్రహించి సూత్రరచన నారంభించుటయందును, ననులోమక్రమమునఁ దనసూత్రములను బ్రారంభించుటయందును నీ మొదటినాల్గు మహేశ్వరసూత్రములు సహాత్కర మగు

సాతిశయమును నితరములగు పది సూత్రములకంటెఁ గల్గి యున్నట్లూహింపనగునా! ఇచట నభిప్రేతమగు విశేషము దిఙ్మాత్రముగ నిరూపింపఁబడుచున్నది.

మొదటి సూత్రము 'వృద్ధిరాదైచ్' అని స్మరింపఁబడుచున్నది. దీనియర్థమేమనఁ, దీర్ఘాకారము ఐ ఔ వర్ణములును వృద్ధియను నొక సంజ్ఞను గల్గియున్నవని. వృద్ధియనునది సంజ్ఞావాచకముగా వ్యాకరణమున వ్యవహరింపఁబడుచున్నను నర్థవిశేషముచే బ్రహ్మవాచకముగా నతిశయమును గనుచున్నది. "బృహి-వృద్ధౌ" అను స్మరణముచే బృహిధాత్వర్థము వృద్ధి యని తేలుచున్నది. బృహిధాతువునకు "సర్వధాతుభ్యో మనిన్, బృంహేర్నోచ్చ" అను నౌణాదికసూత్రములచే మనిన్ప్రత్యయమును, అకారమునుబొందిక చేయుటచే బ్రహ్మశబ్దము నిష్పన్నమగుచున్నది. దానంజేసి బ్రహ్మయన వృద్ధియను నర్థము సుస్పష్టముగదా! అనఁగా బ్రహ్మవృద్ధిశబ్దము లేకార్థకములే. దానంజేసి బ్రహ్మవిదుఁడగు పాణిని తనగ్రంథమునకు మంగళసిద్ధికై సూక్ష్మప్రధానమును స్మరించుటయే గాక యాకారైకారౌకారములకు వృద్ధియను సంజ్ఞ చేయుటచే నయ్యవి బ్రహ్మయనుసంజ్ఞను గూడ నొప్పుచున్నవని ప్రదర్శించినట్లయగును. ఆకారైకారౌకారములు బ్రహ్మమునకు వాచకములేయని రహస్యసంకేతము. ఇట్టి రహస్యసంకేతము గూడ నీ మాహేశ్వరసూత్రములందు నభిప్రేతమైయున్నట్లుల స్ఫురింపఁజేయునట్లు తన సూత్రమును బాణిని స్మరించి యున్నాఁడని చెప్పుట సూత్రాతిశయహేతువే యగుచున్నది.

ఇఁక "అదేఙ్ గుణః" అనునది రెండవసూత్రము. దీనిచే హ్రస్వాకారమునకును 'ఏఓ'లకును గుణమన్నుసంజ్ఞ విధింపఁబడుచున్నది. గుణశబ్దమిచట సంజ్ఞావాచకముగా నలరారుచున్నను గుణశబ్దముచే నుపలక్షితమగునట్టియు గుణసామాన్యస్వరూపమగు నవిద్య యభిప్రేతమగుచు వృద్ధియగు బ్రహ్మముకంటె విలక్షణమగుటంజేసి బ్రహ్మముకంటె నత్యంత విలక్షణ మను స్ఫూర్తిని కలుగఁజేయుచున్నది. దానంజేసియే బ్రహ్మబోధకములగు 'ఐఔ'లకును నవిద్యాబోధకములగు ఏఓలకును భిన్నసూత్రకల్పనమని కూడ హేత్వంతరమును జెప్పవచ్చును. ఇఁక 'ఇ, ఉఋఌ' వర్ణములన్ననో యకారమునందుఁ దెలియవచ్చెడి స్వరభావముకంటె విలక్షణమగు వ్యంజనభావములో నొప్పియుండుటంజేసి 'ఇక్' అను ప్రత్యాహారముచే స్మరింపఁబడినట్లును నకారమునుండి వేఱుచేయఁబడినట్లు నూహింపవచ్చును. ఇక్కులయందుఁ దెలియవచ్చెడి ద్వైధీభావమును సూచించుటకై 'ఇకోగుణవృద్ధీ' యను పరిభాషాసూత్రము స్మరింపఁబడినట్లూహింపవచ్చును. అవిద్యచే బ్రహ్మ మాచ్ఛాదితమగుటంజేసి యవిద్యయే యనఁగా గుణభావమే దెలియవచ్చుచు బ్రహ్మభావము తిరోహితమైనట్లు తోఁచుచున్నదను నాశయమును సూచించుటకై "గుణవృద్ధీ" యను పదమందు గుణశబ్దమును దొలుత స్మరించెనని చెప్పిన యుక్తిసహముగ నుండుననుటకు సందేహము లేదుగదా!

ఇట్లు పరమపవిత్రమగు వైదికసిద్ధాంతమును స్ఫురింపఁజేయు గొప్ప యాశయముతో నీ మూఁడు సూత్రములు

స్మరింపఁబడుటంజేసి, యీ మూఁడుసూత్రములును బాణినీయ గ్రంథమున మకుటముగ నలరారుచున్నవి. ఇఁక గ్రంథాంతిమసూత్ర మగు "అ అ" అను సూత్రముచే గ్రంథాంతమునందలి మంగళమునందుఁగూడ నిష్టదేవతాస్మరణమును జేసినట్లు "అకారః సర్వవర్ణాగ్ర్యః ప్రకాశః పరమేశ్వరః" అను స్మృతిచే విదితమగుచున్నది. ఇట్టి యతిశయముతో నీమూఁడుసూత్రములు నొప్పుచున్నవను నాశయముతోడనే భాష్యకారుఁడగు పతంజలి గూడఁ దన భాష్యమందలి తృతీయాహ్నికమున నీమూఁడుసూత్రములనే విమర్శించియుండెనని కూడఁ జెప్పనొప్పు. కావునఁ బాణినీయమున నీమూఁడు సూత్రములకు నెట్టియతిశయము దెలియనగునో మాహేశ్వర సూత్రములందలి తొలినాల్గుసూత్రములందుఁ గూడ నట్టి యతిశయమునే గనదగును. గ్రంథవిస్తరభీతిచే విశేషవిషయములుపరమింపఁబడి ప్రకృత మనుసరింపఁబడుచున్నది.

ఇందు గమనింపఁబడిన విషయము మాత్ర మియ్యది: మాహేశ్వరసూత్రములఁ నాల్గింటిని విలోమక్రమమున స్వీకరించి పాణినిమహాశయుఁడు తన గ్రంథమందలి మొదటి మూఁడుసూత్రములగు, "వృద్ధిరాదైచ్, అదేఙ్ గుణః, ఇకో గుణవృద్ధీ" అనువానిని, అంతిమసూత్రమగు "అ అ" అను దానిని స్మరించుటచేఁ దనగ్రంథమునను నీ నాల్గుసూత్రములే ప్రధానమని భావించిన ట్లూహింపవచ్చును. అట్టి యతిశయ ముత్తరసూత్రముచేఁ బ్రదర్శింపఁబడుచున్నది.

5. హ య వ ర ట్ - ల ణ్.

మాహేశ్వరసూత్రములలో మొదటి నాల్గింటిచేతను స్వరములయొక్క క్రమము స్వోచితోత్పత్తిస్థానక్రమమున కనుగుణముగ వ్యవస్థచేయఁబడి యున్నటులఁ బ్రదర్శింపఁబడినది. ఇట్టిక్రమము ప్రాచీనాక్షర సమామ్నాయమునందలి క్రమమునకు ననుగుణముగనే యున్నటుల "అ ఇ ఉ ణ్, ఋ ౡ క్" అను సూత్రములచే సుస్పష్టముగఁ దెలియవచ్చుచున్నది.

ఇఁక వ్యంజనములు మిగిలిన పదిసూత్రములచేఁ బ్రదర్శింపఁబడుచున్నవి. మాహేశ్వరసూత్రములందుఁ బ్రదర్శింపఁబడిన వ్యంజనములక్రమము ప్రాచీన వ్యంజనముల క్రమముకంటె నత్యంతము విలక్షణముగా నున్నటుల సుస్పష్టము. ఇట్టివైలక్షణ్యమునకుఁగలకారణ మీ వ్యంజనములందుఁ గూడ స్వరములయొక్క స్థానక్రమము ననుసరించి క్రమము నేర్పరచుటయే పరమాశయముగాఁ గల్గియుండుటయేయని తెలియవచ్చుచున్నది. వ్యంజనములు స్పర్శములనియు నంతస్థములనియు నూష్మములనియు ముత్తెఱఁగునఁబరఁగుచున్నవి. ఇందు స్పర్శము లైదువర్గములుగ స్థానక్రమము ననుసరించి విభజింపఁబడి యున్నవి. అంతస్థములు నూష్మములును నెనిమిదివర్ణములుగా నలరారుచు స్వరములట్లు వేఱువేఱుస్థానములం దుత్పన్నము లగుచున్నవి. ఇంతియకాదు. ప్రాచీనసమామ్నాయమున వీనియొక్క క్రమమునకు నుపపత్తిని గల్పించుటకు నిష్ఫలమగు నవకాశము చిక్కదు. ఏలయన ప్రాచీనసమామ్నాయ

మున నీవర్ణము లిత్తెఱఁగునఁ బరఁగుచున్నవి. 'య ర ల వ శ ష స హ' యని.

ఇందు యకారమున కుత్పత్తిస్థానము తాలువు. రేఫమునకు ఋకారమట్లు మూర్ధము స్థానముగా నభిప్రేతమై యున్నది. లకారమునకు దంతము స్థానము. వకారమునకు నోష్ఠము ప్రధానమగుస్థానము. శవర్ణమునకుఁ దాలువే స్థానము. అట్లే షకారమునకు మూర్ధము స్థానముగా నభిప్రేతమైనది. సకారము దంతమే స్థానముగాఁ గలది. హకారము కంఠ్యము. ఈక్రమము పైనిఁ దెలియవచ్చెడి యచ్చుల క్రమమునకు భిన్నము. ఇది యట్లుండ నిందుఁ దెలియవచ్చెడి "య ర ల వ" లకు 'ఇ ఉ ఋ ఌ' వర్ణములతోఁ బ్రక్రియయందు నియతమగు సంబంధ మొకటి తెలియవచ్చుచున్నది. ఇ ఉ ఋ ఌ వర్ణములకును, య ర ల వ లకును బ్రక్రియయందలి సంబంధముచేఁగాని స్థానసంబంధముచేఁగాని క్రమము భేదించుచుండును. అట్టి సంబంధముచేఁ గ్రమము నభిలషించినచో 'య వ ర ల' అను క్రమము సమంజసముగానుండును. ఇఁక నకారమునకు స్థానసంబంధముగలవర్ణ మీ వర్ణములలో హకారము తక్క వేఱొండువర్ణము తెలియరాదు. దానం జేసి "అ ఇ ఉ ఋ ఌ" అను స్వరములతో ననుగుణమగు స్థానక్రమము ననుసరించుటకై "హ య వ ర ట్, లణ్" అను రెండు సూత్రములు పరఁగుచున్నవి. అచ్చులలో "అ ఇ ఉ ఋ ఌ" అను వర్ణములకు రెండుసూత్రము లెట్లుపదేశింపఁబడెనో యాతీరుననే హయవరలకుఁగూడ రెండు సూత్రములే యుపదేశింపఁబడెను.

కాని యొకింతవిశేష మిందుఁ గలదు. ఏమన 'అ ఇ ఉ ణ్' సూత్రమందలి 'అ ఇ ఉ' వర్ణములకును 'ఋ ఌ క్' సూత్రము నందలి ఋ ఌ వర్ణములకును సంబంధించిన హాయవర లౌకిక సూత్రముగా "హాయవరట్" అనియు 'ఌ' కారమునకు సంబంధించిన లకారము వేఱొకసూత్రముగ 'లణ్' అనియు నుపదేశింపఁబడెను.

ఇట్టివిభాగమునందలి విశేషమొకింత విచారణీయంబు. ఏమన, భాషయందు ఌకారమునకుఁ బ్రసిద్ధిలేదు. కావున ఌకారము నుపదేశించుట యవసరముగాఁ దోఁపదు. కాని యుపదేశింపఁబడెను. అట్టియుపదేశమునకుఁ బ్రయోజన మేమగు నను విచికిత్స వార్త్తికకారుఁడగు వరరుచికాలమునుండియు బయలువెడలినట్లు సుస్పష్టముగఁ దెలియవచ్చుచున్నది. భాషయందు ఌకారమునకుఁ బ్రయోజనములేకున్నను బ్రయోజనమును గనుచున్న 'అఇఉఋ' అనుస్వరములకు ననుగుణమగు 'హాయవర'ల తోఁపాటు సుప్రసిద్ధమగు లకారమొకటి భాషయందు విపులప్రచారమును గనియున్నది. అచ్చుల కనుగుణముగ హల్లులు జనించుట వర్ణోత్పత్తిక్రమమును జూచిన నువ్యక్తమగుచున్నది. అట్టిస్థితియందు దంత్యముగాఁ దెలియఁబడు 'లతథదధన'లకు మూలమగు స్వరమెద్దియైనగలదా యను నాశంకకవకాశము కలుగుచున్నది. అట్టి యాశంకానివృత్తికి లకారముతోఁ సమానస్థానము గల్గిన స్వరమగు ఌకారముపదేశింపఁబడెననియు నట్టి ఌకారమునకు సహజసిద్ధమగు లకారమువంటిప్రయోజనము లేదనిసూచించుటకు ఌకారమునకు

"ఋ ఌ క్" సూత్రమునందుఁ బొందికయు, ఌకారముకంటె విలక్షణమగు సహజస్థప్రచారముగల్గిన ల కారమునకు 'ల ణ్' అను సూత్రమునఁ బృథగుపదేశమును జేయఁబడెనని నిశ్చయింపనొప్పు. కావున "హ య వ ర ట్, లణ్" అని రెండు సూత్రములయొక్క ప్రవృత్తికి నియ్యదియే కారణమని తెల్లియవచ్చుచున్నది.

ఇఁక 'హ య వ ర ట్' అను సూత్రమునందలి యిత్సంజ్ఞావర్ణమగు 'ట' కారముచేఁ బ్రాచీనవర్ణసమామ్నాయమునఁ గవర్గచవర్గములవిమ్మటఁ దెలియవచ్చెడి టవర్గము సూచింపఁ బడుచున్నది. మహేశ్వరసూత్రములందు వ్యంజనములయొక్క క్రమమునకుఁ బ్రాచీనవర్ణసమామ్నాయముతో నత్యంత వైలక్షణ్యము గన్పట్టుచున్నది. ప్రాచీనవర్ణసమామ్నాయముగూడ మహత్తరమగు ప్రయోజనముతో నలరారుచున్నదనియు నట్టిక్రమ మించుకేనియుఁ బరాకుఁ జెందబడఁగూడదనియుఁ దలఁచి యట్టి గొప్పయాశయముతో నీ మహేశ్వరసూత్రములందలి ప్రత్యాహారవర్ణములలో 'క్, చ్, ట్' లయొక్క క్రమ మాశ్రయింపఁబడెనని గ్రహించునది.

'లణ్' సూత్రమునందు అకారణకారములు రెండిత్సంజ్ఞలుగా వినఁబడుచున్నవి: దానంజేసి 'లణ్' సూత్రముచే నభిప్రేతమగు వర్ణము హల్మాత్రము, ఇందుఁదెలియవచ్చెడి యకారముతోపాటు పూర్వసూత్రమందు వినవచ్చెడి యకారాదులయందు నుత్తరసూత్రములందు వినవచ్చెడి 'ఞ' కారాదులయందును గూడ నకార ముపదేశింపఁ బడియే యున్నది.

ఇదివఱకు 'అణ్ అచ్' అక్' అను ప్రత్యాహారములందు సూత్రములందుపదేశింపఁబడినవిధముననే యకారాదిస్వరము లించుకేనియు వ్యత్యాసము లేక గ్రహింపఁబడుచున్నవి. దానంజేసి ప్రత్యాహారమునందుఁ దెలియవచ్చెడి హకారాది వర్ణములు గూడ నుపదేశించిన విధముననే గ్రహింపఁబడ వలయుననునాశంక గల్గును. అట్టి యాశంకను బోఁగొట్టి హకారాదులయందలియకార ముచ్చారణార్థమని గ్రహింపఁజేయు టయు, 'రల' లను మాత్రము సూచించు ర ప్రత్యాహార మును విధించుటయును ప్రయోజనముగాఁ గల్గి 'హయవరట్' సూత్రమునకును, "ఞమఙణనమ్" ఆదిగాఁ గల సూత్రము లకును మధ్యను గాకాక్షిన్యాయముచే 'లణ్' సూత్రమందలి యకారమునకు నిత్సంజ్ఞ విధింపఁబడెను. ఇత్సంజ్ఞావర్ణమున వ్యవహారసిద్ధికై యుచ్చరింపఁబడి ప్రయోగములందు శ్రూయ మాణముగాని వర్ణమని యభిప్రాయము.

'లణ్' సూత్రమునందు నొకే హల్లుపదేశింపఁబడి యందలియకారమునకే యిత్సంజ్ఞారూపమగు ప్రయోజన మున్నదని చెప్పుటచే నితరసూత్రములందలి హల్లులపై నుండెడి యకారముల కుచ్చారణమాత్రమే ప్రయోజనము సిద్ధించుచు వేఱొండు ప్రయోజనము లేదని సిద్ధించుచున్నది. 'లణ్' సూత్రమందలి ణ కారరూపేత్సంజ్ఞా వర్ణమున్ననో టవర్గముయొక్క యంతిమాక్షరమును బ్రాచీనవర్ణసమామ్నా యానుగుణముగ సూచించుటయే ప్రయోజనముగాఁ గల దియై యొప్పుచున్నది.

7. ఞ మ ఙ ణ నమ్.

"హయవరట్, లణ్" అను సూత్రములచే 'అ ఇ ఉ ణ్, ఋ ఌ క్' అను సూత్రములచే నుపదేశింపఁబడిన స్వరములతో సంబంధముగల్గిన 'హ య వ ర ల" అను వ్యంజనములు రెండుసూత్రములలో నుపదేశింపఁబడినవి.

ఇఁక 'ఏ ఓ ఐ ఔ' లతో సంబంధించిన వ్యంజనములు లేమింజేసి యవ్వాని కనుగుణములగు సూత్రములు విధించుటకుఁ దగుసావకాశము లేకపోయినను 'ఏ ఓ ఐ ఔ' లయందుఁ దెలియవచ్చెడి విశేషమువంటి విశేషముతో నొప్పు హల్లులు వినఁబడుచున్నవి. అట్టి విశేషమేమన - స్థానద్వయసంబంధము. అట్టిస్థానద్వయసంబంధము గల్గిన హల్లు లన్నో వర్గములం దైదవవర్ణములగు "ఙ ఞ ణ న మ" లు. ఈవర్ణములకు వేఱు వేఱుచ్చారణస్థానములు దెలియవచ్చుచున్నను బ్రతివర్ణమును నాసికతో సంబంధించియుండుటంజేసి బ్రతివర్ణమును స్థానద్వయసామాన్యముగాఁ గల్గియున్నట్లు దలంపఁబడుచున్నది. ఈవర్ణములకు నాసికతోడి సంబంధము స్వరములకుఁ దెలియవచ్చెడి- "ముఖనాసికావచనోఽనునాసికః" (పా. 1 1-8) అను సూత్రముచే విధింపఁబడినయనునాసికస్వరముతోడిసంబంధమా లేక యంతకంటెవిలక్షణమగుసంబంధమా యనునది గమనింపవలసినవిషయము. పరికించిచూడనీసంబంధము స్వరసంబంధముకంటె విలక్షణముగఁ దెలియవచ్చుటచే స్థానసంబంధముగాఁ దలంపఁబడుటంజేసి ఙ కారాదులకు స్థానద్వయసంబంధము దలంపఁబడుచున్నది. కావున స్థానద్వయ

సంబంధముగల యచ్చులసంబంధము ననుసరించి యీ హల్లుల యొక్క క్రమమును గ్రహించుటంజేసి 'ఙకారాదు' లిచట నుపదేశింపఁబడుచున్నవి. అట్లుపదేశించుటలో స్థానక్రమము ననుసరించి యుపదేశింపఁబడినచో 'ఙ ఞ మ ణ' యను క్రమమున నుపదేశింపవలయును. అట్లుపదేశించినచోఁ గేవల ముపదేశమాత్రమే యగుచుఁ బ్రయోజనాంతర మలవడుట కవకాశములేదు. 'అ ఇ ఉ ఋ' లకు సరియగు క్రమమున 'హ య వ ర' లను గ్రహించినటుల నీ నునాసికవర్ణములను గ్రహింపక కంఠస్థానికమునగు ఙకారము 'ఞ మ' లకు ననంతరమున నుపదేశింపఁబడియె. ఇద్దానికిఁ గారణమేమన- "ఙమో హ్రస్వాదచి ఙముణ్నిత్యమ్" (పా. 8-3-32) అను సూత్రమున ఙముట్ప్రత్యాహారమున నీ 'ఞ మ' కారములు గ్రహింపఁబడక ఙకార మాదిగాఁగల వర్ణములు అనఁగా 'ఙ ణ న'లు మాత్రమే గ్రహింపఁబడుటకొఱకని గ్రహించునది. కాఁగా నీమార్పు 'ఙమ్' ప్రత్యాహారసిద్ధికై పరఁగుచుఁ బ్రక్రియ కత్యంతోపకార మగుచున్నదని భావము. ఇంతియ కాదు. ఇంకను వేఱొకవిశేష మిందుఁ గలదు. ప్రాచీనాక్షర సమామ్నాయమునందు . స్వరములలో నౌకారమునకుఁ బిమ్మట ననుస్వారమనుపేరఁ బరఁగునది యొకటి స్వరముగ భావింపఁబడుచుఁ దెలియవచ్చుచున్నది. ఆ యనుస్వార మీ మాహేశ్వరసూత్రముం దెచటను గూడ నుపదేశింపఁబడలేదు. దానంజేసి యీ యనుస్వార మెందులకు నుపదేశింపఁబడ లేదను నాశంకగలుగ నా యనుస్వార మనునదియే యీ ఙము

వర్ణములుగఁ బరిణమించుటంజేసి యనుస్వారప్రయోజన మీ యైదువర్ణములచే సిద్ధించుచున్నది. కావునఁ బ్రత్యేకముగా ననుస్వారమును గ్రహింప నవసరము లేదని యనుస్వారము పేర్కొనఁబడక యథాస్థానమున నీ యైదువర్ణములు నుపదేశింపఁబడినవను నూహ కవకాశము గల్గుచున్నది. దానంజేసి స్వరములందలి సంఖ్యాలాఘవము కూడ నభిప్రేత మగుచున్నది.

అనుస్వారకార్య మీ యైదువర్ణములచే సిద్ధించుటంజేసి యనుస్వారమెట్లు పేర్కొనఁబడినదో యట్లే విసర్గకార్యము హకారముచే సిద్ధించుటంజేసి విసర్గము కూడ నీ మాహేశ్వర సూత్రములందు పేర్కొనఁబడియే. స్వరముగాఁ దలంపఁబడెడి విసర్గముయొక్క ఫలము హకారముచే గతార్థమగుటచేతనే యచ్చులకు వెనువెంటనే హకార ముపదేశింపఁబడియె నని కూడ గ్రహింపనొప్పును. ఈ సూత్రమునందు 'మ్' అను వర్ణ మిత్సంజ్ఞకముగా గ్రహింపఁబడుచున్నది. ఈ 'మ్' అను వర్ణ మితరసూత్రములందలి యిత్సంజ్ఞావర్ణములకంటె వైజాత్యము నొప్పియున్నది. ఇతరసూత్రములందలి యిత్సంజ్ఞావర్ణములు సూత్రములం దుపదేశింపఁబడిన వర్ణములకంటె భిన్నముగా నలరారుచున్నవి. మకారమన్ననో యీసూత్రమందుపదేశింపఁబడిన మకారమే యగుచున్నది. ఇట్లుపదేశించుటయందు విశేషప్రయోజనముండితీరవలయును. అదెద్దియన ఇంతకు ముందుసూత్రమున ణకార మిత్సంజ్ఞగా నుపదేశింపఁబడియె ననియు నద్దానిచేఁ బ్రాచీనాక్షరసమామ్నాయమునం దుప

దేశింపఁబడిన కకారాదిణకారాంతములగు స్పర్శములయొక్క క్రమవిశేషముగూడ స్మరింపఁబడినదనియు నిర్వచింపఁబడియె. ఇఁక నిచటి యిత్సంజ్ఞకమకారముచే స్పర్శములయందలి ణకారమునకుఁ బిమ్మటఁ బ్రాచీనాక్షరసమామ్నాయమం దుపదేశింపఁబడిన "తథ దధన, పఫ బభ మ"యను మకారాంతములగుస్పర్శములయొక్క స్ఫూర్తిని గలుగఁజేయుటయే పరమతాత్పర్యమని నిశ్చయింపనగును.

సూత్రప్రస్తకవిశేషము.

ఇంతవరకు "అఇఉణ్, ఋఌక్, ఏఓఙ్, ఐఔచ్, హయవరట్, లణ్, ఞమఙణనమ్" అను సూత్రప్రస్తకము యొక్క ప్రయోజనవిశేషములు కొంతవఱకు నిరూపింపఁబడియె. ఇఁక నీసూత్రప్రస్తకముచేఁ దెలియవచ్చెడి విశేషము వివరింపఁబడుచున్నది. ఏమన - ఈయేడు సూత్రములచే మాహేశ్వరసూత్రములందలి మిగిలిన సగముసూత్రములుగూడ గతార్థములగుచున్నవి. ఈసగము సూత్రములచే గతార్థమగు విశేషమేమన నక్షరసమామ్నాయమునందు భాషతోఁ బ్రయోజనము గల్గిన స్వరములును స్వరములతో సంబంధముకల్గిన వ్యంజనములును బుష్కలముగ నుపదేశింపఁబడినవి. అవెవ్వియన—

"అ ఇ ఉ ఋ ఌ ఏ ఓ ఐ ఔ హ య వ ర ల ఞ మ ఙ ణ న" యను పందొమ్మిది వర్ణములు. ఈ వర్ణములచేఁ బ్రాచీనాక్షర సమామ్నాయమందలి యకారాద్యౌకారాంతములగు పదునాల్గుస్వరములను "ఙ ఞ ణ న మ య ర ల వ

హ ళ" యను పదునొకండు వ్యంజనములు బిందు విసర్గములు రెండును మొత్త మిరువదియేడు వర్ణము లుపదేశింపఁబడినవే యగుచున్నవి. మిగిలిన వర్ణములగు "కఖగఘ, చఛజఝ, టఠడఢ, తథదధ, పఫబభ శషస" యను ఇరువదిమూఁడు వర్ణము లుత్తరసూత్రపుస్తకములచే నుపదేశింపఁబడుచున్నవి.

ఇందొకయపూర్వమగు విశేషముమాత్రము గలదు. ఏమన - ప్రాచీనాక్షరసమామ్నాయమున బిందువిసర్గములు రెండును స్వరములతోఁ బాటు స్వరములవలెనే యుపదేశింపఁబడినవి. మహేశ్వరసూత్రములందన్ననో యయ్యవి యుపేక్షింపఁబడి తత్స్థానమున, "ఞ మ ఙ ణ న" లును హాకారమును నుపదేశింపఁబడుటచే బిందువిసర్గములు రెండును వ్యంజనములే యని భావింపఁబడినట్లు నిశ్చయింపనగును. ఇంతియకాదు. ఈ బిందువిసర్గములు రెండు నెల్లపుడు నచ్చులకంటెనే పరములుగా వ్యవహరింపఁబడుచున్నవి. అచ్చులకంటెఁ బరముగా వ్యవహరింపఁబడు వర్ణములు హల్లులేగాని యచ్చులెంతమాత్రము గాఁజాలవుగదా! ఒకానొకచో నట్లుచ్చరింపఁబడినను నా యచ్చులు శ్రూయమాణములుగాక సంధిచే నపహృతములే యగుచున్నవి. కావున నచ్చులకంటె నియ్యవి పరములుగా వ్యవహరింపఁబడుటంజేసికూడ వీనికి హల్త్వము దృఢమగునని చెప్పనగును.

ఇఁక నీ సూత్రపుస్తకముచే నుపదేశింపఁబడిన పందొమ్మిది వర్ణములచేఁ బ్రాచీనాక్షర సమామ్నాయమందలి యిరువదియేడు వర్ణములుమాత్రమే యభిప్రేతములుగాక

ప్రత్యాహారవర్ణములుగు "క్ జ్ చ్ ట్ త్ మ్" అను నాతింటిచే మిగిలిన "క ఖ గ ఘ చ ఛ జ ఝ ట ఠ డ ఢ త థ ద ధ ప ఫ బ భ" యను నిరువది స్పర్శములుగూడ నుపదేశింపఁబడినవే యగుచు నించుమించు వర్ణసమామ్నాయ మంతయు నుపదేశింపఁబడినట్లే యగును. దానంజేసి ప్రాచీ నాక్షర సమామ్నాయమందలి 'శ ష స' ల నుండి తొలఁగిన నలుపదియేడు వర్ణములును మాహేశ్వరసమామ్నాయమందలి 'శషస'ల నుండి తొలఁగిన ముప్పదితొమ్మిదివర్ణములు నుపదే శింపఁబడినవే యగుచున్నవి. దానంజేసి యీ సూత్ర సప్తకముచే నక్షర సమామ్నాయవిశేషమంతయు నుపదే శింపఁబడినదే యగుచుండుటవలన మిగిలిన సూత్రసప్తక ముచేఁ దొలిసూత్రసప్తకమునం దుపదేశింపఁబడిన యీ ఇత్సంజ్ఞావర్ణములచే సూచితమగు నర్థమే వివరింపఁబడుచున్న దని చెప్పవచ్చును. కావునఁ బైని నిరూపించిన సూత్రసప్త కమునందలి యిత్సంజ్ఞావర్ణములచే సూచితమగు నర్థమే యీ దిగువ వివరింపఁబడుచున్నది.

ఝ భ ఞ్ - ఘ ఢ ధ ష్.

ఈ రెండుసూత్రములందును బ్రాచీనాక్షర సమా మ్నాయమందలి 'కచటతప' వర్గములయొక్క చతుర్థవర్ణము లుపదేశింపఁబడుచున్నవి. తొలుతఁ జతుర్థవర్ణములను గ్రహిం చుటకుఁ గల కారణ మిదివఱకు వర్గములందలి పంచమాక్ష రములను గ్రహించి "ఞమఙణనమ్" అని యుపదేశించెను. ఆ వర్ణములకు సన్నిధియందుండిన "ఝభఘఢధ" అను వ

ముత్తే ప్రథమోపస్థితికము లగుటంజేసి యియ్యవియే స్వీక
రింపఁబడినవి. ఆవర్ణములను దొలుత స్వీకరించుటలో విశేషము
గోచరింప 'ఝభ' లోకసూత్రముగ 'ఝభఞ్' అనియు 'ఘ
ఢధ'లు వేఱొకసూత్రముగ 'ఘఢధష్' అని వేఱొకసూత్ర
ముగ నుపదేశింపఁబడినవి.

ఇఁక 'ఝభఞ్' అను సూత్రమున 'ఞ్' అను వర్ణ
మిత్సంజ్ఞకముగా నుపదేశింపఁబడియె. ఇందులకుఁ గారణమేమ
నఁగా నింతకుమున్న 'ఐఔచ్' అను సూత్రమున నుపదేశిం
పఁబడిన 'చ'కారమునకుఁ జ వర్గసూచకత్వము చెప్పఁబడి
యెను. చ కారముతో పాటు కటవర్గములు నుపదేశింపఁబడి
నవి. అట్లు 'క ట' వర్గములతో సంబంధించిన 'ఙణ' కారములు
ప్రయోజన విశేషము నభిలషించి యుపదేశింపఁబడినట్లు
నిర్వచింపఁబడియె. ఇఁక 'కట' వర్ణములతో పాటుపదేశింపఁ
బడిన చ కారమునకు సంబంధించిన ఞ కారము నుపదిష్టం
బగుటచే నా ఞ కారమును స్ఫురింపఁజేయ నీ సూత్రమున నా
ఞ కార ముపదేశింపఁబడియె.

'ఘఢధష్' అను సూత్రమున 'ష' కార మిత్సంజ్ఞక
ముగా నుపదేశింపఁబడియెను. ఇందలియాశయ మేమనఁగాఁ
బై సూత్రన్యాసకముచేఁ బ్రాచీనాక్షర సమామ్నాయమునం
దును మాహేశ్వరసమామ్నాయమునందును గూడఁ దెలియ
వచ్చెడి వర్ణములలో 'శషస'లు తక్క తదితరవర్ణములన్నియు
భావితములగుచున్నవని చెప్పబడియెను. అట్లాసూత్రమునందు
భావింపఁబడని 'శ ష స' లను స్ఫురింపఁజేయఁ దన్మధ్యపతిత

వర్ణమగు షకార మిచట నిత్సంజ్ఞకముగా నుపదేశింపఁ బడినది. ఈ షకారము కాకాక్షిన్యాయముచే 'శ స' లను స్ఫురింపఁ జేయుటవలన 'శ ష స' లుగూడ నిచట నుపదేశింపఁ బడినవే యగుచున్నవి. ఇట్లే 'ఘ ఢ ధ ష్' అను తొమ్మిదవ సూత్రమున నీషకారము తొమ్మిదవయిత్సంజ్ఞావర్ణముగా నుప దేశించుటచే సంఖ్యాసామాన్యముగా నవపూర్వానుగు విశేష ముపదేశింపఁబడుచున్నది. అయ్యాది యప్రస్తుతమగుటంజేసి విరమింపఁబడినది.

జ బ గ డ ద శ్.

ప్రాచీనాక్షర సమామ్నాయమందలి వర్గ చతుర్థా క్షరములు వివృతార్థకములుగాఁగ దత్సాన్నిధ్యవశమునఁదృతీ యాక్షరములగు జబగడదలు క్రమముగ బుద్ధ్యారూఢము లగుచున్నవి. జబగడదలన్నను యించు కేనియు విశేష భేదమున కవకాశము నీయక యొకేసూత్రముగ నొప్పిడియునకాశమును గల్గియుండుటంజేసిఁజబగడదశ్ 'అను సూత్రముపదేశింపఁబడు చున్నది. ఇఁక 'జ బ గ డ ద శ్' అనుసూత్రమున 'శ' వర్ణ మిత్సంజ్ఞగా నుపదేశింపఁబడియె. ఇందుఁగలవిశేష మేమన షకారము నిదివరకు నిత్సంజ్ఞముగా నుపదేశించుట వలన నయ్యాది మధ్యవర్ణముగాఁగల 'శ స' లలోఁ బూర్వపరశంక గల్గును. అందుఁ బూర్వవర్ణమును 'అభ్యర్హితం పూర్వమ్మ'ను న్యాయముచే శవర్ణమును స్ఫురింపఁజేయ నిందు శవర్ణమిత్సం జ్ఞగా నుపదేశింపఁబడియె. మఱియు శవర్ణ మూహ్మలలో

మొదటివర్ణ మగుటచేసి యట్టి యూష్మలను గణమును స్ఫురింపఁజేయుటకు -ఖయ్యాది యుపదేశింపఁబడినది.

ఖ ఫ ఛ ఠ థ చ ట త వ్.

ఇఁక స్పర్శములలో 'జ బ గ డ ద' ల యొక్క సాన్నిధ్యనశమునఁ దెలియవచ్చెడి వర్ణములు, 'ఛ ఫ ఖ ఠ థ' లు. ఈ 'ఛ ఫ ఖ ఠ థ' లంతకుముందువలెనే యీక్రమము ననుసరించినచోఁ బ్రక్రియయందొకింత బాధగల్గుటంజేసి యట్టి బాధ గలుగకుండ 'ఖ ఛ' లకు స్థానపరివర్తనము చేయ నట్టి బాధ వారించుటవలనను విశేషప్రయోజనము లభించుటవలనను 'ఖ ఛ' లకుఁ బరివర్తనముచేసి 'ఖ ఫ ఛ ఠ థ' యను క్రమము ననుసరించెను. ఇట్టిద్వితీయాక్షరక్రమము ననుసరించి ప్రథమాక్షరములకుఁ గూడఁ గ్రమముననుసరించినచో వర్గప్రథమాక్షరములకుఁ 'క ప చ ట త' అనుక్రమముగూడ ననుమేయమే యగుచున్నది. దానంజేసి వర్గద్వితీయాక్షరములకు వర్గప్రథమాక్షరములను బొందికచేసిన 'ఖ ఫ ఛ ఠ థ క ప చ ట త' యను సూత్రమును యోజింప నమకట్టి భాషాప్రచారమును బరిశీలింప నందుఁ గపవర్ణములు ప్రతిబంధకములుగాఁ గన్పట్టె. అందుచేఁగపలను వేఱుసేసి "ఖ ఫ ఛ ఠ థ చ ట త వ్" అను సూత్రము ననుసరించెనని యోజింపనొప్పును. దానిచేఁగల్గుప్రయోజనము శాస్త్రమునందు సర్వవిధముల దృష్టమగుచున్నది.

ఈ సూత్రమునందు 'వ' కార మిత్సంజ్ఞావర్ణముగా నుపదేశింపఁబడినది. ఈవకారమును గ్రహించుటచే 'య ర ల వ శ ష స' యను ప్రాచీనవర్ణ సమామ్నాయమందలి వర్ణ

ములందలి యపూర్వమగు మధ్యస్థితి సూచింపఁబడు చున్నది. ఎట్లన - 'యరల'వర్ణము లేస్థానక్రమము ననుసరించియున్నవో యాతీరుననే 'శషస' వర్ణములుగూడ నట్టి స్థానమును ననుసరించుచుండుటచే నీ యరల వర్ణములు శషస వర్ణములు ననుతులకు మధ్యస్థానముగా నలరారుచున్నవను నభిప్రాయమును సూచించుటయే గాక యంతస్థలయవధినిగూడ సూచించుటకై యయ్యది యుపదేశింపఁబడినది.

క ప య్.

స్పర్శాక్షరములలో మిగిలిన కపలు రెండును 'కపయ్' అను సూత్రముగా నుపదేశింపఁబడియెను. ఈ రెండువర్ణములచే వర్ణోత్పత్తిస్థానములలో నగ్రగణ్యములగు కంఠోష్ఠములు రెండును సూచింపఁ బడుచున్నవి. ఇంతియకాదు. స్పర్శవర్గములందు నాద్యంతవర్గములందలి యాద్యంతాక్షరము లిందుఁ బొందికచేయఁబడుటచేఁ బ్రాచీనసమామ్నాయమునందలి స్పర్శవర్గక్రమముగూడ విశేషముతో నొప్పియుండి ప్రయోజనమును గనియున్నదనికూడఁ దెలియవచ్చుచున్నది.

ఇచట 'య్' అనునది యిత్సంజ్ఞావర్ణముగా నుపదేశింపఁబడుచున్నది. ఇయ్యది ప్రాచీన వర్ణ సమామ్నాయమునందలి స్పర్శవర్గాంతమందలి యాదివర్గసూచకమని యుత్తర సూత్రములగు 'శ ష స ర్, హ ల్' అను సూత్రములందలి యిత్సంజ్ఞావర్ణములను 'ర్ ల్' వర్ణములనుగూడఁ జూచినచో సువిజ్ఞేయ మగుచున్నది.

శ ష స ర్.

ఈ సూత్రమునందు 'శ ష స' లు ప్రాచీనాక్షర సమామ్నాయమునం దేక్రమమున నేతీరున నంతమునందు నిలిచియున్నవో యా తీరుననే యీ సూత్రములందునుగూడ నుపదేశింపఁబడుచున్నవి.

ఈసూత్రమున 'ర్' అను వర్ణ మిత్సంజ్ఞకముగా గ్రహింపఁబడినది. దీనిప్రయోజనము 'క ప య్' సూత్రమునందలి యిత్సంజ్ఞావర్ణమగు యకారప్రస్తానమునందే నిర్వచింపఁబడినది. ఏమనఁ, ప్రాచీనాక్షరసమామ్నాయమందలియకారాదులక్రమమును స్ఫురింపఁజేయుటయే యని.

హ ల్.

పై పదుమూఁడుసూత్రములచే భాషకు నభిప్రేతమగు వర్ణములన్నియుఁ బుష్కలముగా నుపదేశింపఁబడినవను నానందముచే నొక్కసారి యీపదుమూఁడుసూత్రములను సింహావలోకనమును జేయను, 'హయవరట్' సూత్రమున నుపదేశింపఁబడిన 'హ' కారముచే 'శలఇగుపధాదనిటఃక్సః (పా. 3-1-45) మున్నగుసూత్రములందలి 'శల్, రల్' ఝల్, వల్' మొదలగు ప్రత్యాహారములయందు హకారము గ్రహింపఁబడక పోవుటచేఁ బ్రక్రియకు బాధగలుగ నట్టిబాధను దొలఁగింపను నీసూత్రమును 'హల్' అని ప్రత్యేకముగా నంతిమసూత్రముగా నుపదేశించెను. ఇందొక విశేషముగూడఁ గలదు. ప్రాచీనాక్షర సమామ్నాయమునందు 'శ ష స' వర్ణములతోపాటు 'హ' కార ముచ్చరింపబడినక్రమముననే యిచటఁ

కూడ 'శషస' వర్ణములకనంతరము 'హ' కార ముపదేశింపఁ బడుచున్నది.

ఇట్లుపదేశించుచు అకార హకారముల మధ్యముననే సకలవర్ణములున్నవని ప్రాచీనవర్ణసమామ్నాయమున కవిరుద్ధముగ నున్నట్లు చెప్పఁబడియెను. ప్రాచీనవర్ణసమామ్నాయమునకును మాహేశ్వర సమామ్నాయమునకును గల సజాతీయధర్మమెద్దియన- ఆదియం దకారమును నంతమునను 'శషసహ'లు నెట్టిమార్పును లేకుండఁ బ్రయోగింపఁబడియుండుట. అకారము మొదలు శవర్ణమువఱకునుండు వర్ణములన్నియు విశేష ప్రయోజనము నభిలషించి మాహేశ్వరసూత్రములం దద్భుతమగు క్రమమున నుపదేశింపఁబడియున్నట్లు సుస్పష్టము.

ఈసూత్రమునందు 'ల్' అను వర్ణమిత్సంజ్ఞగా నుపదేశింపఁబడియెను. అద్దానియొక్క ప్రయోజన మంతస్థములయందలి క్రమము ప్రాచీనాక్షరానుగుణమే యని నిర్ణయించుటయే.

ఇంకఁ బ్రాచీనాక్షరసమామ్నాయమునందుఁ దెలియవచ్చెడి 'ళ క్ష' యను వర్ణము లీ మహేశ్వరసూత్రములం దుపదేశింపఁబడియుండలేదు. ఏలయన భాషాప్రచారమున 'ళ'కారమును లకారతుల్యముగను క్షవర్ణమును 'కష' యోగజనితముగను గ్రహించుటచే భాషాప్రయోజనము సిద్ధించుటవలన లాఘవముకొఱకు బిందువిసర్గములతో పాటియ్యవి యుపేక్షింపఁబడినవని యూహింపవచ్చును. కాని పర్యాలోచనము చేసిన ళకారక్షకారములు ణకారమువలె మూర్ధన్యములగుచు విశేష ప్రయోజనములతో పాటొప్పారుచుండుట

వెలసిన మాహేశ్వరసూత్రములు సమామ్నాయముగ నుపదేశింప బడినవి.

సంస్కృతమునకు మాహేశ్వరసూత్రములే సరియైన వర్ణసమామ్నాయమనబడుచున్నది,

అ ఇ ఉ ణ్ ఋ ఌ క్ ఏ ఓ ఙ్ ఐ ఔ చ్ హయవరట్ లణ్ ఞ మ ఙ ణ న మ్ ఝ భ ఞ్ ఘ ఢ ధ ష్ జబగడదశ్ ఖ ఫ ఛ ఠ థ చటతవ కపయ శషసహ అను సూత్రములను బట్టి రాసియున్నది.

ఇందుచే ఏర్పడువర్ణసమామ్నాయమున హకారద్వయము హకార ద్వయముగ నుపదేశింపబడుట తెలియవచ్చును. పాణినిమహర్షియు "అ అ" యను సంస్కృతసూత్రముచే వివృతసంవృతభేద ములచే రెండకారములు స్మరింపబడినవి. అకారముతో సజా తీయమగునట్టి హకారము. రెండకారములకును విలక్షణమగు రెండవహకారములుండుటయు క్కనహామే: మహేశ్వర సూత్రములందు స్మరింపబడిన హకారద్వయ ముపదేశింప బడిన వర్ణసమామ్నాయమునకు నాద్యంతములని నిరూపింపబడినవి. బడిన హకారముతో హకారమును బొం దికగా నుచ్చరింపబడిన యకారముతో హకారమును బొం దిక చేసి యుచ్చరించిన రెండువిధములగు నర్థమును స్ఫురింపజేయును. అందు మొదటిహకారముతోఁ బొందిక చేసి భావించినచో సకారము మొదలు హకారమువఱకుఁగల యచ్చులన్నియు బుద్ధిగోచరములగును. రెండవహకారముతోఁ బొందిక చేసి భావించినచో నచ్చులును హల్లులునుగూడ బుద్ధిగోచరమగుచు వర్ణసమామ్నాయమంతయుఁగూడ బుద్ధి

గోచరమగును. రెండుహాకారములను బొందికచేసి 'హా హా' యని గ్రహించినచో హల్లులసముదాయమంతయు బుద్ధిగోచరమగును. ఇట్లీమహేశ్వరసముదాయమునఁ బలువిధములగు విశేషములిమిడియున్నట్లు తత్త్వవేత్తలు పరిదర్శించుచున్నారు.

ఇఁకఁ బ్రాచీనాక్షరసమామ్నాయమన్ననో—

"అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః

క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ

త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ శ ష స హ

ళ క్ష" అని పరఁగుచున్నది.

ఈ సమామ్నాయము నారాయణ సమామ్నాయమని బుధులచేఁ బేర్కొనఁబడుచు సనాతనకాలమునుండి పవిత్రముగా నెన్నఁబడుచున్నది. ఈ సమామ్నాయమునందు "కాదినవ, టాదినవ, పాదిపంచ, యాద్యష్ట" అను సూత్రములచేఁ దెలియవచ్చెడి సంఖ్యాసామాన్యముచే భాషయందు వివిధములగు శబ్దములకుఁ దెలియవచ్చెడి యర్థసామ్యమునకు హేతువగుచు జిజ్ఞాసువులకుఁ బరమప్రయోజనము నొసఁగుచున్నది. అట్టి పరమప్రయోజనము సర్వభాషలయందును మాహేశ్వర సూత్రములందుఁగూడ నీ క్రమమునందలి మాత్రికాక్రమమును సూచించునట్లేతత్సంజ్ఞావర్గములు నిర్దేశింపఁబడి యున్నవని పరిదర్శింపఁబడియెను. కావున భాషాతత్త్వాన్వేషణతత్పరులకు నీ రెండువర్ణసమామ్నాయములు పవిత్రములును నుపాదేయములును నగుచున్నవి. ఇట్టి యుత్తమమును

[illegible]యమునందు[illegible]గా వివరించి యుం ముపదేశించినతర్వాత యీను [illegible]నుసరించి [illegible]మార్గము ఘటించునని [illegible]ము:—

"[illegible] [illegible]నిగమామ్నాయో వాక్యమామ్నాయః [illegible] [illegible]త్రిమంత్రో వేదితవ్యో [illegible] సర్వవేదపారగో [illegible] [illegible] జ్ఞానీ భవతి. [illegible] [illegible] స్వర్గే లోకే మహీయతే" అని యుపదేశించి యున్నారు.

—: ఓం తత్సత్ :—